నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
ఆదివారం జులై 28, 2024 www.navatelangana.com

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)



వర్షాలు కురుస్తున్నందున అంటు రోగాలు, విష జ్వరాలు వ్యాపిస్తాయని గిరిజనులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్ అన్నారు. శనివారం కన్నాయిగూడ మండలంలోని పిహెచ్సి పరిధిలో గల చింతలమూరి గొత్తికోయ హ్యాబిటేషన్‌లో క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రోగ నిర్ధారణ చేపట్టారు. అనంతరం ఆ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. వర్షాకాలం తగ్గేవరకు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కాల్వల్లోని నీటిని తాగొద్దని,వేడివేడి ఆహార పదార్థాలను తినాలన్నారు. ఏఎన్ఎంలు ఆశాలు ప్రతిరోజు గిరిజన గుడాల్లో పర్యటించి వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయాలన్నారు. అధికంగా విష జ్వరాలు ఉన్న వారిని సామాజిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు.

వరంగల్, హన్మకొండ జిల్లాల్లో 783 గొర్రెల యూనిట్లు రద్దు

రూ.3.42 కోట్లు వాపస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల పథకంలో రెండో విడత ఇవ్వాల్సిన సబ్సిడీ గొర్రెల పంపిణీని నిలుపుదల చేసింది. దీంతో లబ్దిదారులు ఇచ్చిన దరఖాస్తుల మేరకు వారు చెల్లించిన నగదును వాపస్ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన ఈ పథకం తొలి విడతలో సబ్సిడీపై గొర్రెల యూనిట్‌లను పంపిణీ చేసినా, రెండో విడతలో యూనిట్ విలువ పెంచడం, లబ్దిదారుడి వాటా పెంచడం సందేహాలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిలుపుదల చేసి, విచారణ చేపట్టడంతో పెద్ద ఎత్తున నిధుల గోల్‌మాల్ జరిగినట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో పెద్ద మొత్తంలో లబ్దిదారులు వారు చెల్లించిన వాటా మొత్తాన్ని వాపస్ తీసుకుంటున్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లో సబ్సిడీ గొర్రెల పథకాన్ని పరిశీలిస్తే రెండో విడత ఇవ్వాల్సిన సబ్సిడీ గొర్రెల్లో 783 యూనిట్లను రద్దు చేసి, లబ్దిదారులు చెల్లించిన డబ్బులను వాపస్ ఇచ్చారు. ఇప్పటి వరకు రూ.3.42 కోట్ల డబ్బులు డీడీలు చెల్లించిన గొర్రెల పెంపకందారులకు ఇచ్చివేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాలు గతంలో వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాలుగా వున్నప్పుడు పలు మండలాల చేర్పులు, తొలగింపులతో తొలివిడత, తుది విడత యూనిట్లకు సంబంధించి కొంత అయోమయం నెలకొంది. వరంగల్ జిల్లాలో రెండో విడతలో 559 యూనిట్లను రద్దు చేశారు. ఇందుకు చెల్లించిన రూ.2.44 కోట్లను లబ్దిదారులకు వాపస్ చేశారు. హన్మకొండ జిల్లాలో 224 యూనిట్లను రద్దు చేసి రూ.98లక్షలు వాపస్ చేశారు. తొలుత ఈ సబ్సిడీ గొర్రెల పథకం యూనిట్ విలువ రూ.1,25,000 కాగా ఇందులో లబ్దిదారుడు రూ.31,250



చెల్లించాల్సి వుంటుంది. హన్మకొండ జిల్లాలో మరో 85 దరఖాస్తులు కలెక్టర్ వద్ద పెండింగ్‌లో వున్నాయి. 45దరఖాస్తులు తాజాగా డబ్బులు వాపస్ ఇవ్వమని వచ్చాయి. మరో 700 దరఖాస్తులు ఇంకా రావాల్సి వుంది. గొర్రెల పథకం తొలి విడతలో యూనిట్ విలువ రూ.1లక్షా25వేలు వుండగా, ఇందులో లబ్దిదారుడు రూ.31,250 డీడీ రూపంలో పశుసంవర్ధక శాఖకు చెల్లించాల్సి వుంటుంది. రెండో విడతలో యూనిట్ విలువను రూ.1,75,000లకు పెంచారు. ఇందులో లబ్దిదారుడి వాటాను రూ.31,250 నుంచి రూ.41,750లకు పెంచారు.

రూ.10,500 పెరిగిన రెండో విడత లబ్దిదారుడి వాటా

సబ్సిడీ గొర్రెల పథకం రెండో విడతలో లబ్దిదారుడి వాటాను రూ.10,500 లకు పెంచారు. రెండో విడతలో లబ్దిదారుడు చెల్లించాల్సిన వాటాను రూ.31,250 నుండి రూ.41,750కి పెంచారు. ఇంత పెద్ద మొత్తంలో వాటాను పెంచడం పట్ల అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

హన్మకొండ జిల్లాలో 224 యూనిట్ల రద్దు

హన్మకొండ జిల్లాలో రెండో విడతలో 1,079 యూనిట్లకు సంబంధించి 224 యూనిట్లను రద్దు చేశారు. హన్మకొండ జిల్లాలో మొదటి విడతలో 13,719 యూనిట్ల సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేశారు. రెండో విడతలో 1,134 యూనిట్లను పంపిణీ చేశారు. మొత్తంగా హన్మకొండ జిల్లాలో ఇప్పటి వరకు 14,853 గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరిగింది. హసన్‌పర్తి మండలంలో రెండు విడతలు కలిపి 767, ధర్మసాగర్‌లో 1,454, వేలేర్‌లో 1,255, పంథినిలో 1,718, కమలాపూర్‌లో 2,254, ఎల్కతుర్తిలో 1,376, భీమదేవరపల్లిలో 2,051, హన్మకొండలో 48, కాజీపేటలో 156, ఆత్మకూరులో 1,153, ఊరుగొండలో 854, నడికూడలో 1,282, శాయంపేటలో 485 యూనిట్లను పంపిణీ చేశారు.

వరంగల్ జిల్లాలో 559 యూనిట్ల రద్దు

వరంగల్ జిల్లాలో తొలివిడతలో 13 వేల 235 యూనిట్లకుగాను 13వేల209 యూనిట్ల గొర్రెలను పంపిణీ చేశారు. రెండో విడతలో 1,114 యూనిట్లకుగాను 555 యూనిట్లు మాత్రమూ గ్రౌండింగ్ అయ్యాయి. మరో 550యూనిట్లకు సంబంధించి డబ్బులు చెల్లించిన గొర్రెల కాపరులకు వారి చెల్లించిన మొత్తాన్ని వాపస్ ఇచ్చారు. మరో 9మంది మృతి చెందడంతో వారికి డబ్బులు వాపస్ ఇచ్చే విషయం సాంకేతిక సమస్యల నేపథ్యంలో పెండింగ్‌లో వుంది. జిల్లాలో వాపస్ తీసుకున్న గొర్రెలకాపరులు సంగెంలో 29, గీసుగొండలో 94, నెక్కొండలో 1, దుగ్గొండిలో 10, నల్లబెల్లిలో 60, నర్సంపేటలో 4, వర్ధన్నపేటలో 71, పర్వతగిరిలో 82, రాయపర్తిలో 147, వరంగల్ 33, ఖిలావరంగల్‌లో 19 మొత్తంగా 550 మంది గతంలో వారు చెల్లించిన మొత్తాన్ని వాపస్ తీసుకున్నారు.

జోరు వానలతో.. జనం అతలాకుతలం

- పెరుగుతున్న గోదావరి
- పొంగుతున్న వాగులు
- ప్రధాన రహదారిపైకి చేరిన వరద నీరు
- నీట మునిగిన కుక్కతొర్ర వాగు, కొండాపురం బ్రిడ్జిలు
- స్తంభించిన రాకపోకలు
- జలదిగ్బంధంలో గిరిజన గ్రామాలు

నవతెలంగాణ-వెంకటాపురం

గత రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. విస్తారంగా కురుస్తున్న వర్షాల తోడు గోదావరి ఎగువ ప్రాంతంలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో గోదావరి ఉగ్రరూపం దాల్చింది. కాళేశ్వరం నుండి ధవలేశ్వరం వరకు గోదావరి ప్రమాదవ స్థాయిలో పొంగి పొర్లుతుంది. గోదావరి ఉధతికి తోడు వాగులు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండడంతో ప్రధాన రహదారులు ఈట మునిగాయి. వాజేడు మండలం



జలదిగ్బంధంలో గిరిజన గ్రామాలు...

వద్ద 163వ జాతీయ రహదారి నాలుగు రోజులుగా నీటిలోనే మునిగిపోవడంతో జాతీయ రహదారి మూసివేశారు. ఆ ప్రాంతాన్ని ములుగు ఎస్పీ శబరిష్, ఏనాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అక్కడి ప్రజలకు సూచించారు. వెంకటాపురం మండలం కొండాపురం వద్ద జిన్నేల వాగు, వీరభద్రారం వద్ద కుక్కతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. బ్రిడ్జిలపైకి వరద నీరు వచ్చి చేరడంతో రెండు రోజులుగా భద్రాచలం. వెంకటాపురం రాకపోకలు స్తంభించాయి. దాంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆలుబాక పంచాయతీలో వెన్నెల వాగు పొంగి పొర్లుతుంది. దీంతో సీతారాంపురం, ముత్తారం, పెంకవాగు కలిపాక, కర్రవాణి గుంపు గ్రామాలకు రాక పోకలు స్తంభించిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలో కంకలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టిన నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో కర్రెవను గుంపు, మల్లాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పాత్రాపురం పంచాయతీ, లక్ష్మీపురం చుట్టూ వరద నీరు వచ్చి చేరింది. దీంతో గ్రామస్తులు గుట్టలపైకి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రెండు వారాలుగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది, వ్యవసాయ పనులు కూడా అక్రమంగా సాగక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాచపల్లి, మల్లాపురం గ్రామాల శివారుల్లో వరి పంటలు కొంతమేర నీట మునిగాయి. వరద నీరు రెండు మూడు రోజుల్లో తగ్గకుంటే వరి పంటలకు భారీగా నష్టం వాటిల్లే అవకాశముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఎవరిదీ పాపం.. ఎవరికి శాపం ?

- రుణమాఫీ కాకపోవడంతో సహకార సంఘం చుట్టూ ప్రదక్షిణలు
- గతంలో మాఫీ అయినా, కొత్త రుణాలు ఇవ్వలేదు
- కాపులకనపర్తిలో అన్నదాతల ఆందోళన

నవతెలంగాణ-సంగెం

ఎవరి వల్ల తప్పు జరిగిందో కానీ, అన్నం పెట్టే అన్నదాతలకు మాత్రం శాపంగా మారింది. లక్షలోపు రుణమాఫీ రాక రైతులు ఆవేదనతో కాపులకనపర్తి ది రైతు సేవా సహకార సంఘం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జూలై 18న రెండు లక్షల రూపాయల రుణమాఫీ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. అందులో మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణాన్ని మాఫీ చేసి రైతుల ఖాతాలో జమచేశారు. కానీ మండలంలోని ది రైతు సేవా సహకార సంఘం కాపులకనపర్తిలో రుణాలు తీసుకున్న 13గ్రామాల రైతులకు చెందిన ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ కాకపోవడం



ఆందోళనకరంగా మారింది.దీంతో రైతులందరూ సహకార సంఘం, వ్యవసాయాధికారుల చుట్టూ తిరిగినా... ఎవరికీ ఎక్కడా సరైన సమాధానం దొరకడం లేదు, స్పష్టత లేని విధానాలతో రైతులు అయోమయానికి గురవుతూ గొడగొడ ఏడుస్తున్నారు. ఈ సహకార సంఘంలో 2014నుంచి 2018 వరకు 2,45 మంది రైతులు రూ.13 కోట్ల78లక్షల రూపాయల రుణాన్ని తీసుకున్నారు. అందులో 1680మంది రైతులకు కేసీఆర్ ప్రభుత్వంలో పలు దఫాలుగా ఎనిమిది కోట్ల యాభై లక్షల రుణమాఫీ వచ్చింది. ఇంకా మిగిలిన రూ.5కోట్ల28లక్షలు ఉన్న బకాయి 2023 డిసెంబర్ 9రుణమాఫీ కట్ ఆఫ్ డేట్ వరకు రూ.15కోట్ల60 లక్షలగా, 1907మంది రైతులుగా లెక్క తేలింది. ఈ లెక్క ఏ విధంగా చేశారనేది ప్రశ్నార్థకం? ఏ ఒక్క రైతు కూడా కొత్త రుణం ఇవ్వలేదు. ఈ సహకార సంఘం ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ నక్కలగుట్ట శాఖ పరిధిలో ఉంది. గతంలో వచ్చిన రుణ మాఫీ డబ్బులను జమ చేసుకున్నారే తప్ప తిరిగి కొత్త రుణాలను ఇవ్వలేదు. మరి ఆ బ్యాంకు వల్ల ఏమన్నా తప్పిదం జరిగిందా? లేక టెక్నికల్ ప్రాబ్లం వల్ల రుణమాఫీ ఆగిందా? అనే సందిగ్ధం కొనసాగుతుంది. రైతులు మాత్రం ఆవేదనతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికైనా ఈ విషయంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి దృష్టి పెట్టి బ్యాంకు అధికారులతో, వ్యవసాయ శాఖ అధికారులతో సరైన వివరణ తీసుకొని రైతులను ఆదుకోవాల్సిందిగా, రైతులకు భరోసా ఇచ్చి న్యాయం చేయవలసిందిగా రైతులు వేడుకుంటున్నారు.

ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి చట్ల యాకయ్యను వివరణ కోరగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ టెక్నికల్ ప్రాబ్లం ఉన్నట్లుగా బ్యాంక్ అధికారులు చెప్పినట్లు తెలిపారు. ఆధార్ ద్వారా రైతుల స్టేటస్ చూస్తే టు బి ప్రాసెస్డ్ అని ఉన్నదని, రెండో విడతలో తప్పకుండా అందరికీ రుణమాఫీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈజీఎస్ భవనానికి మరమ్మతులు చేయాలి

- భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్
- నవతెలంగాణ కథనానికి స్పందన
- ఉద్యోగులు సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-ఖానాపురం

'చినుకు పడితే కార్యాలయమంతా చిత్తడే' అనే శీర్షికతో నవతెలంగాణ దినపత్రికలో ప్రచురింపబడిన కథనానికి జిల్లా కలెక్టర్ సత్య శారద స్పందించి ఈజీఎస్ భవనాన్ని శనివారం సందర్శించి పరిశీలించారు. భవనస్థితిని పరిశీలనలోకి తీసుకొని వెంటనే మరమ్మత్తులు పనులు చేపట్టాలని ఎంపీడీవో ఈగల భారతిని ఆదేశించారు. కార్యాలయాలలో పని చేస్తున్న సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సకాలంలో కార్యాలయాలకు



హాజరవుతూ అవసరానికి కార్యాలయాన్ని సందర్శించే ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. సైనిక్ పాఠశాలలో మెగా ప్లాంటేషన్ సందర్భంగా నాటించిన మొక్కలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు మంచి ఆహారాన్ని అందించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో జరిగే పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిలో పురోగతి లేదని వెంటనే పాఠశాలలను సందర్శించి పనిలో పురోగతి సాధించి అన్ని సౌకర్యాలతో కూడిన పాఠశాలలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆమె వెంట డీఆర్డీఓ కౌసల్య దేవి, ప్లాంటేషన్ మేనేజర్ రమేష్, ఎంపీఓ సునీల్, ఇంజనీర్ కన్సల్టెంట్ అరుణ్ కుమార్, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్స్ ప్రసాద్ కుమార్, వీరబాబు, రవి, కంప్యూటర్ ఆపరేటర్స్ వీరయ్య, అశోక్ నగర్ జీపీ ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ, సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బందితో సహా సర్ఫ్ ఉద్యోగులు ఉన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

నవతెలంగాణ-గీసుకొండ

మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ సమీపంలో పేకాట ఆడుతున్న రాజిరెడ్డి, రాజు, గిరి, కోటి నలుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్టు గీసుగొండ ఎస్‌హెచ్‌వో బాబులాల్ తెలిపారు. పట్టుబడ్డ వారి నుంచి రూ.12810 స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్‌లో గాయత్రి కంటి హాస్పిటల్ వారి ఆధ్వ ర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు శిబిరం నిర్వాహకులు యూసఫ్ పాషా తెలిపారు. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరంలో అన్ని రకాల కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

అబ్దుల్ కలాం వర్ధంతి

నవతెలంగాణ-చెన్నరావుపేట

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో యువత ఉన్నత స్థాయికి ఎదగాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ భాషామియా, పరికి మధూకర్ అన్నారు. శనివారం ఉప్పరపల్లి దవఖానలో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు.

విద్యుద్ఘాతంతో రైతు మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

వ్యవసాయ పొలంలో విద్యుత్ తీగలను సరిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై మృత్యువాత పడ్డ ఘటన మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో జరిగింది, గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనపురం గ్రామానికి చెందిన తుమ్మలపల్లి రాజిరెడ్డి (50) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. అయితే శనివారం గ్రామ శివారులోని సరళకుంట చెరువు సమీపంలో ఉన్న తన వ్యవసాయ పొలం వద్దనున్న విద్యుత్ మోటారు నడవకపోవడంతో విద్యుత్ స్తంభానికి తగిలించిన తీగలను సరి చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై రైతు అక్కడికక్కడే మృత్యువాత పడ్డట్లు తెలిపారు. మృతుడికి భార్య పద్మ కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఏఎస్ఐ లక్ష్మణమూర్తి సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.



రైలు ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రానికి చెందిన వడ్లూరి సత్యం (42) అప్పుడప్పుడు మతి స్థిమితం కోల్పోతుంటాడు. ఈ క్రమంలో శనివారం వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో రైల్వే ట్రాక్‌పై పడుకోవడంతో రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. మతుడు తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ఉద్యమకారునిగా నల్లబెల్లి మండలంలో మంచి గుర్తింపు పొందారని గ్రామస్తులు పేర్కొన్నారు. మతుడికి భార్య రాణి, కూతురు ఉన్నారు.



సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నెక్కొండ

గ్రామాల్లో వర్షాకాలంలో సీజన్‌లో ప్రభలే సీజనల్ వ్యాధులపట్ల గ్రామస్థులు, తండావాసులు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని నిట్ ఉన్నత్ భారత్ అభియాన్ సమన్వయకులు ప్రొఫెసర్ ఎం.హీరాలాల్ అన్నారు. నెక్కొండ మండలం మడిపల్లి గ్రామంలో సాంకేతిక విద్యా సంస్థ(నిట్) వరంగల్ ఆధ్వర్యంలో ఉన్నత్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిట్ పరిశోధక విద్యార్థి వినోద్ లోక్‌నాయక్ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామంతో ఆరోగ్య వైద్య శిబిరాన్ని చేపట్టినట్లు భారత్ అభియాన్ సమన్వయకులు ప్రొఫెసర్ ఎం.హీరాలాల్ తెలిపారు. ఏడుగురు వైద్యుల బృందం 426 మంది పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు చేయడంతో పాటు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నిట్ విద్యార్థి వినోద్‌లోక్ నాయక్, ఆరోగ్య కేంద్రం వైద్యులు తన్వీర్, సుమన్, ప్రొఫెసర్లు సుబ్బారెడ్డి, సుమంత్, వైద్యులు రాధా రుక్మిణీ, కార్తీక్, రంగిలాల్, సూపర్‌వైజర్ల్ యాకస్వామి, వరమ్మ, సరోజ, సుధాకర్, కవిత, మహేశ్వరి, లక్ష్మీ స్రవంతి, ప్రేమలత పాల్గొన్నారు.



ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు ..

పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

మధ్యాహ్న భోజన విరామసమయంలో ప్లకార్డులతో నిరసన

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులను తక్షణమే పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ శనివారం పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామసమయంలో ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ ఉదయశ్రీ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల ప్రారంభంనుండి 11ఏళ్లుగా ఒకేచోట బదిలీలు, పదోన్నతులు లేకుండా పనిచేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాతోపాటు, వివిధ ప్రాంతాలనుండి వచ్చి పనిచేస్తున్న 11 ఏళ్లుగా ఏలాంటి పదోన్నతులు కల్పించకపోవడంతోపాటు సాధారణ బదిలీలు చేపట్టడంలేదన్నారు. తక్షణమే ఆదర్శ పాఠశాలల్లోని అధ్యాపకులకు పదోన్నతులు కల్పించడంతోపాటు బదిలీలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, వెంకయ్య విష్ణు, రాజు, దీప్తి, అమీనా, శ్రీసుధ పాల్గొన్నారు.



ఇంటింటికి ఫీవర్ సర్వే

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాలాయిగూడెం, మల్లూరు, మొట్లగూడెం, నరసింహ సాగర్ గ్రామాలలో శనివారం ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వేను నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలా సిబ్బందితో కలిసి ఈ ఫీవర్ సర్వేను నిర్వ హించినట్లు చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున తెలిపారు. ఈ సర్వేలో భాగంగా జ్వర పీడితులను గుర్తించి వారికి వైద్య సేవలను అందించడంతోపాటు డ్రైడేలో భాగంగా అపరిశుభ్రంగా ఉన్న వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, నీటి గుంటలలో దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయడం వంటి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో మొత్తం 42మందిని పరీక్షించగా ఐదుగురు జ్వర పీడితులను గుర్తించి వారికి ఉచితంగా మందులు అందజేసినట్టు యమున తెలిపారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రామన్నగూడెం, కిష్టాపురంలో

వరద తీవ్రతను పరిశీలించిన ఎస్పీ డాక్టర్ శబరీష్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే వాగులు వంకలు ఉధృతంగా ప్రవహి స్తుండగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఏటూరు నాగారం రామన్న గూడెం వద్ద గోదావరి నది ఉధతిని పరిశీలించి స్థానిక అధికారులతో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అత్యవసరమైతే వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ఎన్హెచ్163 తెలంగాణ నుండి భూపాలపట్నం చతిస్గఢ్ వెళ్లే రాకపోకలకు అంతరాయం కలిగించిన కడెకల్ వంతెన వద్ద వరద తీవ్రతను ఎస్పీ పరిశీలించారు. అనుకోని విధంగా వరద తీవ్రత పెరిగితే ప్రమాదానికి గురయ్యే గ్రామాల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రమాదం అనిపిస్తే వెంటనే డయల్ 100ద్వారా పోలీసు వారికి సమాచారం అందించాలని సురక్షిత లేదా ఎత్తైన ప్రాంతాలలో ఉండాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పి ఏటూరునాగారం శివమ్ ఉపాధ్యాయ, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్, ఎస్ఐ ఏటూరునాగారం తాజుద్దీన్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఏటూరు నాగారం (ఐటీడీఏ) : గోదావరిలో వరద నీరు అధికంగా చేరుతుండడంతో గోదావరి ఉధతంగా పెరుగుతుందని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ శబరిష్ తెలిపారు. మండలంలోని ఏటూరు నాగారం రామన్నగూడెం పుష్కర ఘాటు వద్ద శనివారం ఎస్పీ గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ అధికార యంత్రాంగం వరద ప్రాంతాలపై ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. మూడో హెచ్చరికకు 17.360కి చేరితే జల వనరుల శాఖ అధికారులు ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారన్నారు. అనంతరం ఎస్పీ రాంనగర్ మండల కేంద్రంలో, కన్నాయిగూడెం మండలంలోని పలువుతట్టు ప్రాంతాలను వాగులను పరిశీలించారు. పోలీస్ అధికారులు సిబ్బంది రక్షణ చర్యల్లోపాల్గొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.



విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలి

ఏటీడబ్ల్యూఓ దేశిరాం

గిరిజన ఆశ్రమ పాఠశాలల వంట మనుషులకు శిక్షణ

నవతెలంగాణ-ములుగు

గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి (ఏటిడబ్ల్యూఓ) దేశిరామ్ తెలిపారు. జగ్గన్నపేట ఆశ్రమ పాఠశాలలో ములుగు, భూపాలపల్లి జిల్లాలలాలోని ఆశ్రమ పాఠశాలలో వంట చేస్తున్న 45మందికి వంటలు ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా దేశిరామ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన వంటలు చేసి పెట్టాలని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పి వేణుగోపాల్, ఉపాధ్యాయులు చేరాలు, వరలక్ష్మి, బన్సీలాల్, ఏఎన్ఎం ఈశ్వరి పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్‌లో 32మంది అభ్యర్థుల ఎంపిక

వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి మోహన్‌లాల్

నవతెలంగాణ-ములుగు

ములుగు ప్రభుత్వ వైద్యకలశాలకు సంబంధించి వివిధ విభాగాలకు చెందిన 32పోస్టులకు పొరుగు సేవల క్రింద(ఔట్సోర్సింగ్) నియమించుటకు అర్హులైన అభ్యర్థులన నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని సెలక్షన్ కమిటీ ద్వారా పరిశీలించి మెరిట్, వయసు, అనుభవం, రోస్టర్ (రూల్ ఆఫ్ రిజర్వేషన్) అమలు పరచి జాబితా తయారు చేయడం జరిగినదనీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి మోహన్ లాల్ శనివారం తెలిపారు. జాబితా నుండి మొదటి విడుతగా 32 మందిని ఎంపిక చేయడం జరిగినదనీ, ఈ జాబితాని జిల్లా పోర్టల్లో కానీ, కలెక్టర్ కార్యాలయంలో, ప్రభుత్వ ఆసుపత్రి నోటీసు బోర్డులోని కాని చూసుకోవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.

బాలసదనంను సందర్శించిన సివిల్ జడ్జి

నవతెలంగాణ-ములుగు

జిల్లా న్యాయ సేవ అదికార సంస్థ ములుగు ఆధ్వర్యంలో శనివారం బాల సదనం (బాలికలు)ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్యలాల్ సందర్శించారు. బాలలకు వసతి సౌకర్యాలు, సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బాలసదనంలో ఉన్న 11 మంది బాలికలతో మాట్లాడి అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బాలసదనం సూపరింటెండెంట్ సుమతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ కష్ణవేణి, చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ సంధ్య, హోంమదర్ సౌజన్య పాల్గొన్నారు.



చల్వాయిలో ప్రతి సోమవారం సంత నిర్వహణ

స్పెషల్ ఆఫీసర్ జవహర్‌రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని చల్వాయి గ్రామంలో ఇక నుండి ప్రతి సోమవారం సంత జరుగుతుందని ఎంపీ డీవో, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ జవహర్‌రెడ్డి తెలిపారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో జవహర్‌రెడ్డి ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో కూడా ప్రతి సోమవారం గ్రామంలో సంత నిర్వహణ ఉండేదని, అయితే జాతీయ రహదారి అభివద్ధి వల్ల సంతను నిలిపివేసినట్టు తెలిఆపరు. ప్రస్తుతం అంగడి నిర్వహణ కోసం గెస్ట్‌హౌస్ ప్రాంతంలో వినియోగదారులకు, వ్యాపారులకు అనుకూలంగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి భారతి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కషి చేస్తుందని అంగడి నిర్వహణలో ఏమైనా సలహాలు సూచనలు ఉన్నా చెప్పి సొంత అభివద్ధి కోసం అందరం కలిసి కషి చేద్దామని సూచించారు.

గుణాత్మక విద్యా జిల్లాగా మార్చాలి : డీఈఓ

అభ్యసన సామర్థ్యాల పెంపు లక్ష్యంగా ఉపాధ్యాయ శిక్షణలు



నవతెలంగాణ-సుబేదారి

విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలు అందించి గుణాత్మక విద్య జిల్లాగా మార్చేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై అన్నారు. హనుమకొండ లోని ప్రభుత్వ పాఠశాలలో రిసోర్స్ పర్సన్ లకు ఒకరోజు శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ నాస్ 2021లో తెలంగాణ రాష్ట్రం విద్యా ప్రగతిలో వెనుకబడి ఉందని అయితే విద్యార్థులకు సరియైన అభ్యసన సామర్థ్యాలు అందిస్తే గుణాత్మక విద్యలభిస్తుందన్నారు. దీంతో విద్యార్థులు లబ్ధి పొందడం మాత్రమే కాక రాష్ట్రం కూడా విద్యా ప్రగతి సాధిస్తుందని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు కాంప్లెక్స్‌స్థాయి సమావేశాల్లో మిగతా ఉపాధ్యాయులకు తగు నైపుణ్యాలు అందించే శిక్షణ తరగతులు ఏర్పాటుచేయాలని, ఉపాధ్యాయుల లక్ష్యం విద్యార్థుల ప్రగతిగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో గుణాత్మక విద్య సమన్వయ అధికారి ఎ.శ్రీనివాస్, ఎంఈవో రాంకిషన్ రాజు, రిసోర్స్ టీచర్లు ఆనందం, బిక్షపతి, పున్నం చందర్, రాజగోపాల్, శ్యాంసుందర్, చంద్రయ్య, దయాకర్ రెడ్డి,రామన్న, సురేష్, శ్రీపాల్ రెడ్డి, డిఎల్ఎంటి రఘు, సీఆర్పీ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అద్దెకు సిద్ధంగా ఆర్టీసీ బస్సులు : డీఎం

నవతెలంగాణ-పరకాల

శుభకార్యాలు, వివాహాలు, విహారయాత్రలకు టీఎస్ ఆర్టీసీ బస్సులను ప్రజలకు అద్దెకివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు డిపో మేనేజర్ రవిచందర్ శనివారం తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పరకాల పట్టణం నుండి వివిధ ప్రాంతాలకు ప్రజలు సురక్షితంగా ప్రయాణం చేయుటకు అతి తక్కువ ఖర్చులతో ఆర్డినరీ, పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులను అద్దెకివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9666919190లో సంప్రదించాలన్నారు.

టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్‌గా నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఎలిమిరెడ్డి నరేందర్‌రెడ్డిని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌పార్టీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ గా నియమిస్తూ ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా అమెరికాలో నివాసం ఉంటున్న నరేందర్‌రెడ్డి అమెరికాలోను, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతు తనను టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్‌గా తనను నియమించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క , తన ప్రయాణంలో సహకరించిన ఎనుముల జగదీశ్వర్‌రెడ్డి , కోమ్మిడి శ్రీనివాస్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

విధులపట్ల పశు వైద్యాధికారుల నిర్లక్ష్యం

నవతెలంగాణ-కమలాపూర్



విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వెటర్నటి సిబ్బందిపై చర్యలు తీసుకో వా లని మండల ప్రజలు కోరారు. శనివారం మండల కేంద్రంలో పశు వైద్యశాల గత కొన్ని రోజులుగా తెరచుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శంభునిపల్లె గ్రామం నుండి ఉదయం పశువైద్యశాలకు డి.ఐలయ్య తమ గేదెలను తీసుకువచ్చిన ఆసుపత్రి ముందు కొన్ని గంటలు వేచి చూసిన వైద్యాధికారులు రాలేదు. గోడపై ఉన్న సెల్‌నెంబర్‌కు ఫోన్ చేస్తే మేము బదిలీపై వెళ్ళామని అధికారులు చెబుతున్నారని సీజనల్ వ్యాధులతో పశువులు ఇబ్బందులు పడుతున్నాయని రోజుల తరబడి పశువైద్యశాల తెరవకుండా ఇపుడు బదిలీ జరిగిందని చెప్పడం ఎంతవరకు సరికాదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశువైద్యశాలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రభుత్వ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

- **కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్**
- **సోషల్ వెల్ఫేర్, ఎస్ఎంఎస్ హాస్టల్స్ సమస్యలపై సర్వే**




నవతెలంగాణ-నయీంనగర్

ప్రభుత్వ హాస్టల్లోని సమస్యలని వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మందసంపత్ అన్నారు. కులవివక్ష వేతిరేక పోరాట సం ఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ బాలుర, బాలికల, ఎస్ఎంఎస్ హాస్టల్ సమస్యలపై శనివారం సర్వే నిర్వహించారు. హనుమ కొండ ఎస్సీ బాలికల హాస్టల్, గిరిజన హాస్టల్ ఎస్ఎంఎస్ హాస్టల్లో రెండు బృం దాలుగా ఏర్పడి సర్వేలు నిర్వహించారు. అనంతరం మందసంపత్ మాట్లాడు తూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి హాస్టల్లో ఉన్న పిల్లలు ఉంటు న్న గదులకి వెంటిలేషన్ సరిగ్గా లేకపోవడం, అలాగే దోమలు, ఈగలు, బాత్ రూములకు తలుపులు లేకపోవడం,నాణ్యమైన భోజనాన్ని అందజేయక అనేక రకాలుగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నట్లు కేవీపీఎస్ సర్వే బృందా లకి తెలిపారన్నారు. కొన్ని హాస్టల్లు సొంత భవనాలు లేక కనీసం బాత్రూమ్ సౌకర్యం లేక విద్యార్థులు బహిర్భూమికి వెళ్లాల్సిసి వస్తుందని తమ గోడు వెళ్ల బోసుకున్నారన్నారు. వెంటనే సమస్యల్ని పరిష్కారం చేయడం కోసం అధికా రులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కలెక్టర్ల వినతి పత్రాలతో పాటు, రా ష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి హాస్టల్‌లో మౌలిక, సదుపాయాలు కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సర్వేలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, శీలం శ్రీనివాస్, దేవర సంపత్, తుపాకుల సుధాకర్, శీలం జోష్న, విజయ, సుకర్ణ, శాంతి, సుజాత పాల్గొన్నారు.

జెన్‌ప్యాక్ట్ డ్రైవ్‌లో 100 మంది తాళ్లపద్మావతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సోమిడి తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ కాలేజ్‌లో శనివారం జరిగిన జెన్‌ప్యాక్ట్ డ్రైవ్‌లో 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆ కళాశతాళ్ల పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ తాళ్ల మల్లేశం తెలిపారు. టాస్క్ సమన్వయంతో జెన్‌ప్యాక్ట్ వారి హైదరాబాద్ వరంగల్ క్యాంపస్‌లకోసం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 650 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా సుమారు 100 మంది విద్యార్థులుఎంపికయ్యారన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు మంచి ప్లేస్‌మెంట్లు పొందేందుకు అన్ని రకాల సౌకర్యాలు, శిక్షణను అందజేస్తామని పునరుద్ఘాటించారు, డ్రైవ్ విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జెన్‌ప్యాక్ట్ టాస్క్ రీజినల్ కో-ఆర్డినేటర్ రామకృష్ణ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ వంశీచైతన్య, ప్రిన్సిపాల్ డాక్టర్ వేలు, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శ్రీనివాసరావు, అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు మార్చుకోవాలి

పరకాల ఏసీపీ కిశోర్ కుమార్



నవతెలంగాణ-ఆత్మకూరు

ప్రభుత్వ ఉపాధ్యాయుల పనితీరును మార్చుకోవాలని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ సూచించారు. శనివారం ఆత్మకూరు జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం నిర్మలకుమారి అధ్యక్షతన జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఏసీపీ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని బయటికి తీయాలన్నారు. బెల్లు, బిల్లు అనే పద్ధతిని విడనాడి విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధఉంచి వారి భవిష్యత్తుకు పునాదులు వేయాలన్నారు. విద్యార్థులు హాజరు శాతం తగ్గడానికి ప్రభుత్వ ఉపాధ్యాయుల కారణమన్నారు. ఉపాధ్యాయులు తాము కూర్చున్న కొమ్మను తామే నరికేసుకునే స్థాయికి వచ్చారన్నారు. ఉపాధ్యాయులపైన విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగేలా వ్యవహరించాలన్నారు. తరగతి గదుల్లోనే సమాజానికి పునాదులు ఏర్పడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సంతోష్ కుమార్ న్యాయవాదులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు వీడని గ్రహణం..?







- **మరమ్మతు పనులకు రూ.10.21 కోట్ల నిధులు మంజూరు**
- **ఏడాది గడిచిన 50శాతం పూర్తికాని పనులు**
- **కాఫ్ హాలిడే ప్రకటించిన పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్**
- **చలివాగు మరమ్మతు పనుల ఆలస్యంపై ఎమ్మెల్యే ఫైర్**
- **పనులు చేయకుంటే కాంట్రాక్టర్‌ను మార్చాలని ఎమ్మెల్యే ఆదేశం**

నవతెలంగాణ-శాయంపేట

రబీ, ఖరీఫ్ సీజన్లలో రెండు పంటలకు సాగునీరు అందించే మధ్యతరహా చలివాగు ప్రాజెక్టు రైతులకు వరప్రదాయనిగా నిలుస్తోంది.60వసంతాలు పూర్తిచేసుకున్న చలివాగు ప్రాజెక్టు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మరమ్మతులకు నోచుకోలేదు. ఫలితంగా చివరి ఆయకట్టుకు సాగునీరు అందకపోవడంతో రైతులుపంటలకు దూరమవుతున్నారు. 1964లో నిర్మాణమైన ప్రాజెక్టు అప్పటినుండి ఇప్పటి వరకు ప్రతీ సీజన్‌కు ఆయకట్టు రైతులు రెండు పంటలు పండిస్తూ వ్యవసాయ రంగంలో ముందుకు పోతున్నారు. ప్రాజెక్టుకు ప్రధాన కాలువతోపాటు కుడి, ఎడమకాలువలపై రైతులు ఆధారపడి వ్యవసాయం చేసున్నారు. ప్రధానకాలువ ఆయకట్టు 124 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉండగా, కుడికాలువ ఆయకట్టు 285 ఎకరాలు, ఎడమకాలువ ఆయకట్టు 737 ఎకరాలు మొత్తం 3,065 ఎకరాలకు అధికారికంగా సాగునీరు అందు తుండగా, అనధికారికంగా 2,000 ఎకరాల వరకు సాగునీరు అందిస్తుంది. ఈ క్రమంలో ప్రాజెక్టు గత పదేళ్ల నుండి మరమ్మతులకు నోచుకోక ప్రాజెక్టు కట్టపై పిచ్చి మొక్కలు, తుమ్మలు మొలిచి కట్టపై నడవలేని స్థితికి చేరుకుంది. ప్రధాన కాలువతో పాటు కుడి, ఎడమ కాలువలో పిచ్చిమొక్కలు మొలసి చివరాయకట్టుకు సాగునీరందక గత ఖరీఫ్ పంటలకు దూరమయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చలివాగు ప్రాజెక్టు మరమ్మతులకు గత ప్రభుత్వం రూ.10.20 కోట్లు మరమ్మతుల కోసం మంజూరు చేసింది.

మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గత ఏడాది జులై 9న పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. శిలాఫలకం వేసి ఏడాది గడిచినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వహిస్తుండంతో ఇప్పటివరకు 50శాతం పనులు పూర్తికాలేదని నీటిపారుదలశాఖ అధికారులు తెలుపుతున్నారు.

ప్రాజెక్టులోకి 7 మండలాల వరద నీరు ...

చలివాగు ప్రాజెక్టులో ప్రతి వర్షాకాలం శాయంపేట చుట్టుపక్కల ఉన్న 7మండలాలు ఆత్మకూర్, దుగ్గొండి, నల్లబెల్లి, గీసుకొండ, వరంగల్, దామెర, మల్లంపల్లి మండలాలకు సంబంధించిన వరదనీరు ప్రాజెక్టులో చేరి ప్రాజెక్టు నిండుకుండలా కనిపిస్తుంది. దీనికితోడు దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా భీమ్ ఘన్పూర్ చెరువు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న చలివాగు ప్రాజెక్టుకు 7 క్యూసెక్స్ నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఇదే ప్రాజెక్టు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధర్మసాగర్ లిఫ్టుకు అదే 7 క్యూసెక్స్ నీటిని నిరంతరం పంపింగ్ చేసి పంపుతున్నారు. చలివాగు ప్రాజెక్టు నీటిని పరకాల, శాయంపేట మండలాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా త్రాగునీటిని, ఆయకట్టు రైతులకు సాగునీటికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకొంటున్నారు.

క్రాప్ హాలిడే ప్రకటించిన పూర్తికాని పనులు ...

చలివాగు ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వ లైనింగ్, కట్ట , మత్తడి, తూముల మరమ్మత్తు, జంగిల్ కటింగ్, తదితర పనుల కోసం 10 కోట్ల 20 లక్షల నిధులు మంజూరు కాగా, అప్పటి ఎమ్మెల్యే గండ్ర వెంక టరమణారెడ్డి గత ఏడాది జూలై 9న పనులు చేపట్టడానికి శంకు స్థాపన చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ, శిలాఫలకం వేసి ఆరు నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

గత ఏడాది నవంబర్‌నెలలో చలివాగు ప్రాజెక్టు శిఖంలో ఆయకట్టు రైతులు అందరూ నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసుకొని పనుల మరమ్మతుకోసం క్రాఫ్ హాలిడే ప్రకటించుకున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ జంగిల్ కటింగ్, కట్ట మరమ్మతు, కొంతమేరకు సిమెంట్ లైనింగ్‌పనులు, కొన్ని తూముల మరమ్మత్తు పనులు చేసే అర్థాంతరంగా వదిలీ వేశారు. క్రాప్ హాలిడే తో రైతులు నష్టపోయిన కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకపోవడంతో రైతులు ఆగ్రహంవ్యక్తం చేస్తున్నారు. తూము నిర్మాణం కూడా అధికారుల నిర్లక్ష్యంతో నాసిరకంగా చేశారని ఆరోపిస్తున్నారు.

రెండుసార్లు ప్రధాన కాల్వకు గండి ...

చలివాగు ప్రాజెక్ట్ ప్రధాన కాలువ కొప్పుల బ్రిడ్జి పక్కన గత ఏడాది అక్టోబర్ 30న కాలువకు గండిపడగా అధికారులు తాత్కాలికంగా మట్టితో పూడ్చివేశారు. మరల కాలువ గుండా సాగునీరు సరఫరా చేయడంతో నవంబర్ 2న గండి పడింది. అధికారులు తాత్కాలికంగా మరమ్మత్తు చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ కాల్వకు గండి పడిన ప్రదేశంలో శాశ్వత మరమత్తు పనులు చేశారు.

పనులు పూర్తి కాకపోవడంతో ఎమ్మెల్యే ఫైర్ ..

చలివాగు ప్రాజెక్టులో 18 ఫీట్లకు నీటిమట్టం చేరి అలుగు పోస్తుండడంతో, వానకాలం పంటకు సాగునీరు అందించేందుకు ఈనెల 22న నీటిపారుదల శాఖ అధికారులు నీటి విడుదల కార్యక్రమం చేపట్టగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని తూము ద్వారా నీటి విడుదల చేశారు. సంబంధిత అధికారులకు ప్రాజెక్టు మరమత్తు పనులపై చర్చించారు. ఇంకా పనులు చేయాల్సి ఉన్నాయని కాంట్రాక్ట్ అందుబాటులో ఉండడం లేదని చెప్పడంతో ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. నిధులు దుర్వినియోగం కాకుండా కాంట్రాక్టర్ను మార్చివేయాలని ఆదేశించారు. మరమ్మత్తు పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మొదటి పంట పూర్తయ్యాక అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు మిగులు పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అగ్రిమెంట్ అధికారులు డెసిషన్ తీసుకోవాలి : గిరిధర్, ఐబీ డిఈ

చలివాగు ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం గత ప్రభుత్వం 10.21 కోట్ల నిధులను విడుదల చేసింది. రైతులు మరమ్మత్తు కోసం క్రాఫ్ట్ హాలిడే ప్రకటించగా, జంగిల్ కటింగ్, కొద్దిగా మేరకు సిమెంటు లైనింగ్, తూము రిపేరు లాంటి పనులు పూర్తయ్యాయి. ఇంకా 50% పనులు పూర్తి కావాల్సి ఉంది. మొదటి పంట పూర్తయ్యాక అక్టోబర్ నుండి పనులు చేయిస్తాం. ప్రస్తుతం చివరాయకట్టు వరకు సాగునీరందేలా చర్యలు తీసుకుంటున్నాము. సంబంధిత కాంట్రాక్టర్లపై అగ్రిమెంట్ అధికారులు డెసిషన్ తీసుకోవాలి.

బ్యాంకుల అభివృద్ధికి ఉద్యోగులు సమిష్టిగా కృషి చేయాలి

- **టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**



నవతెలంగాణ-నయీంనగర్

జిల్లా బ్యాంకుల అభివృద్ధికి ఉద్యోగులు సమిష్టిగా కృషి చేసి ప్రగతిపథంలోకి తీ సుకురావాలని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పిలుపునిచ్చారు. తెలంగాణ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుకొండలోని డీసీసీబీ సెంట్రల్ బ్యాంక్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మొదటి మహాజనసభకు ముఖ్య అతిథిగా మార్నేని రవీందర్‌రావు హాజరై మాట్లాడుతూ బ్యాంక్ ఉద్యోగస్తుల సమస్యలు నేరుగా నా దృష్టికి తీసుకువస్తే పాలకవర్గంతో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ సేవలు మాకు ఎంతో సంతృప్తిని కలిగిస్తున్నాయన్నారు. సీపీఓ వ్యవస్థనురద్దులో మావంతు కృషితోనే నేడు ఉద్యోగస్తులు ఆనందంగా ఉన్నారన్నారు. సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పిస్తామన్నారు. జిల్లా బ్యాంకుల అభివృద్ధికి మనం అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. మా వంతు సహకారం మీ అసోసియేషన్‌కి ఎల్లవేళలా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో టేస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య, డిసిసిబి మహబూబ్ నగర్ చైర్మన్ వెంకటయ్య, డిసిసిబి అదిలాబాద్ చైర్మన్ బోజారెడ్డి, డిసిసిబి మెదక్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, తెలంగాణ డిస్ట్రిక్ట్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రియాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్,అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, ఉదయశ్రీ, కురువనాయక్, అజయ్ రెడ్డి,చందర్ రావు, విశ్వేశ్వర్,స్రవంతి, కష్ణ ప్రసాద్,శైలజ, అజయ్ వివిధ జిల్లాల కో ఆపరేటివ్ బ్యాంక్ జిఎం, ఏజీఎం ,డీజీఎంలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

- **సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య**



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఆగస్టు 5,6,7 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య పిలుపునిచ్చారు. శనివారం ఫాతిమా నగర్ సెంటర్‌లో మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో చుక్కయ మాట్లాడుతూ కాజీపేట మండలంలోని పిఎఫ్ ఆఫీస్ రోడ్డు భీమ్ నగర్ కనుక దుర్గ ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర విభజనలో ఇచ్చినహామీ ప్రకారం కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జిల్లాకు తీవ్ర అన్యాయంచేసి వ్యాగన్ పరిశ్రమకు శంకుస్థాపన చేసి చేతులు దులుపుకుందన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగా రాన్ని గాలికి వదిలిందని, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు నేటికీ పూర్తికాలేదన్నారు. బయ్యారంలో ఉక్కుపరిశ్రమ నిర్మిస్తామని చెప్పి నేడు కేంద్రం మంత్రి కిషన్ రెడ్డి బయ్యారంలో నాణ్యమైన ఇనుము లభ్యం కావడం లేదని సాకులు చెబుతున్నారని విమర్శించారు.

400వందల పైచిలుకు సీట్లు గెలుస్తామని ప్రగల్బాలు పలికిన ప్రధాని మోది పరివారాన్ని ప్రజలు కేవలం 240సీట్లకే పరిమితం చేశారన్నారు. హనుమకొండ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని, అధిక ఫీజులను అరికట్టాలని, పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, వివక్షతలను అరికట్టాలన్నారు. విద్యారంగ సమస్యలపై, ఉద్యోగ, కార్మిక, నిరుద్యోగ సమస్యలపై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎం పార్టీకి రాబోవు కాలంలో సమరశీలపోరాటాలు నిర్వహించుటకు అంకితభావం కలిగిన సుశిక్షితులైన కార్యకర్తలను తయారు చేయుటకు ఆగస్టు5,6,7 తేదీల్లో కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఈ తరగతులకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు ఆర్థికంగా, హార్దికంగా సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సునీత యాదవ్, డింపుల్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతులకు ఏర్పాట్లు : డీఈ

నవతెలంగాణ-దామెర



అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ డిఈ భానుప్రకాష్ అన్నారు. శనివారం ఏఈ సమ్మిరెడ్డితో కలిసి మండలంలోని పులుకుర్తి, వెంకటాపూర్, కోగిలవాయి, ఊరుగొండ, ఒగ్లాపూర్, పసరుగొండ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించారు. మిషన్ భగీరథ వాటర్ కనెక్షన్‌లను పరిశీలించిన అనంతరం డిఈ మాట్లాడుతూ మిషన్‌భగీరథ వాటర్ కనెక్షన్, మరుగుదొడ్ల సౌకర్యం కోసం వర్క్‌ప్లాన్ రూ పొందించి త్వరలోనే నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్‌లు జంగం రాణి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- **న్యాయమూర్తి శాలిని లింగం**

నవతెలంగాణ-ఆత్మకూరు



విద్యార్థి దశ నుండే చట్టాలు న్యాయ వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని పరకాల కోర్టు జడ్జి శాలిని లింగం అన్నారు. శనివారం ఆత్మకూరు జెడ్పీఎస్ఎస్ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటైన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి శాలిని లింగం మాట్లాడుతూ చెడు వ్యసనాలు కలిగి ఉన్న వారికి దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. చట్టం దృష్టిలో అందరూ సామానులని ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో లైంగిక వేధింపులకు అసభ్య ప్రవర్తన ఎదురైనప్పుడు పాఠశాల ఉపాధ్యాయులకు గాని తల్లిదండ్రులకు గాని తెలియజేసి రక్షణ పొందాలన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని తమకు జరిగిన అన్యాయాన్ని భయపడకుండా ఎదుర్కోవాలని విద్యార్థినులకు పిలుపునిచ్చారు.

అనంతరం పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు గూడెంపాడు మాజీ సర్పంచ్ రేమిడి మల్లారెడ్డి ,మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేమిడి మల్లారెడ్డి విద్యార్థి ఎండి శభాజ్ హమీద్‌కు బంగారు పతకంతోపాటు నగదు బహుమతిని అందజేశారు. అలాగే మ నోజ్ సాయి తేజ, భవాని లాస్యకు రూ.1000లు నగదు బహుమతిని జడ్జి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసో సియేషన్ అధ్యక్షులు బందీల స్వామి, మాజీ పిపి భాస్కర్ రెడ్డి, హెచ్ఎం నిర్మల కుమారి, హైకోర్టు ఏజిపి గట్ల మహిపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి న్యాయవాది టింగి లి కారి సత్యనారాయణ, న్యాయవాది ఒంటేరు రాజస్వామి మెరుగు శ్రీనివాస్ బార్ సోసియేషన్ జాయింట్ సెక్రెటరీ జంగ స్వప్న, ఉపాధ్యాయులు ఐత రాజు, సోమయ్య, వేమారెడ్డి, శ్రీదేవి, సమత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

నవతెలంగాణ-పరకాల



సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. మండలంలోని మలక్‌పేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలను శనివారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కృష్ణవేణితో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందించే అన్ని పథకాలు వస్తున్నాయా ? నాణ్యమైన విద్యను బోధిస్తున్నారా అని ఆరా తీస్తూ విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తున్న సమయంలో వంటశాలను, స్టోర్ రూమును క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులతో భోజనం చేశారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న అన్ని వసతులను కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం రికార్డులను పరిశీలించి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల ప్రాంగణమంతా పరిశుభ్రంగా ఉంచాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులు కల్పిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలని ,మినరల్ వాటర్ అందించాలని, ఎప్పటికీ అందుబాటులో మెడికల్ సిబ్బంది ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

శ్రీవేద పాఠశాలలో బోనాల వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని శ్రీవేద పాఠశాలలో శనివారం బోనాల పండుగను హెచ్ఎం విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలను అలంకరించుకొని నెత్తిపై ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు వేద, ప్రియాంక, సల్మా, కీర్తిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం జులై 28, 2024 | www.navatelangana.com

నేడు సొసైటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాలు పంపిణీ..

అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాళేశ్వరం జోనల్ యువత అధ్యక్షుడు కుమార్ యాదవ్

నవతెలంగాణ-మల్హర్ రావు



ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్ ఆదేశాల మేరకు నేడు(ఆదివారం) మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని సొసైటీ కాళేశ్వరం జోనల్ యువత అధ్యక్షుడు చింతల కుమార్‌యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి హాజరవుతారని, కాటారం డివిజన్ లోని సొసైటీ నాయకులు, సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే చిత్రపతాలను అంబేద్కర్ వాదులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై చిత్రపటాలను స్వీకరించాలన్నారు.

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట: పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-మల్హర్ రావు



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులకు పెద్దపీట వేసిందని తాడిచెర్ల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎన్నడు లేని విధంగా 25 శాతం నిధులు వ్యవసాయానికి కేటాయించడం హర్షించదగిన విషమన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీకి బడ్జెట్ కేటాయించి ఖర్చు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ధాన్యానికి రూ.500 బోనస్ ప్రకటించినందుకు రైతుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డి,,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్కా సూర్య ప్రకాష్ రావు, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, సర్వా నాయక్‌లు పాల్గొన్నారు.



పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి: ఎఐఎస్ఎఫ్

బురదలో వరి నాట్లు వేసి నిరసన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం, పాఠశాలల కాంప్లెక్స్ రోడ్డు కు వెంటనే మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డును నిర్మించాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.సోతుకు.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బురదలో వరి నాట్లు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో గుంతలమయం కావడం వల్ల పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ వెళు తున్నారని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వెంటనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరారు. గతంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు వేస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని గుర్తు చేశారు. ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణం చేపట్టకపోతే అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రవీణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఓద్దుల సాకేత్ రెడ్డి, దాసరి నగేష్, గోశిక సంపత్, జన్ను నాని, సాయి, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

నేటి నుండి మావోయిస్టుల వారోత్సవాలు..

అప్రమత్తమైన పోలీసులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నేటి నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు జరుపుకోవాలని మావోయిస్టులు పిలుపునివ్వడంతో పోలీసులు అప్రమత్తమై మావోయిస్టు వారోత్సవాలను ఎక్కడ జరగకుండా తెలంగాణ మహారాష్ట్ర సరిహ ద్దులలో గోదావరి పరివాహక ప్రాంతాలలో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావో యిస్టులు ప్రతి సంవత్సరం జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతున్న ఆ సమయంలో ఆ సందర్భంగా ఏదో ఒక సంఘటన జరిపి వారి ఉనికి చాటుకుంటూ అమాయక ప్రజలను బలి తీసుకుంటున్నారని పోలీసులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ సరిహద్దు గోదావరి పరివాహక ప్రాంతాల్లో మేడిగడ్డ బ్యారేజీ వద్ద అటు కాళేశ్వరం అంతరాష్ట్ర బ్రిడ్జి వద్ద ప్రత్యేకంగా పోలీసులు తనిఖీలు చేపడుతున్నారు. అదేవిధంగా నిత్యం మారుమూల ప్రాంతాలలో కూంబింగ్ చేపడుతున్నారు.

జాతీయ స్థాయి నంది అవార్డుకు ఎంపికైన లక్ష్మీస్ అమ్మ ఫౌండేషన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయస్థాయి నంది అవార్డుకు లక్ష్మీస్ అమ్మ ఫౌండేషన్ ఎంపికైనట్లు విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ అవార్డుల ఎంపిక కమిటీ సభ్యుడు డాక్టర్ ఎస్ఆర్వీ వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...శ్రీ గౌతమేశ్వర గోసంరక్షణ సమితి, విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ వారు హైదరాబాద్ వేదికగా త్యాగరాయ గాన సభ (మెయిన్ హాల్) లో నేడు జరగబోయే జాతీయ స్థాయి గౌతమీ బంగారు నంది జాతీయ పురస్కారం - 2024 కు గానూ ఉత్తమ సేవా రంగంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కు చెందిన లక్ష్మీ ఫౌండేషన్ సేవా సంస్థను ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలుగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వారి విశిష్ట సేవలను గుర్తించి విశ్వ విఖ్యాత కీర్తి పురస్కారాలు 2024 సంవత్స రానికి గాను జాతీ యస్థాయిలో ఈ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని నేడు త్యాగరాజు గాన సభ చిక్కడపల్లి, హైదరాబాద్‌లో ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అందుకుంటారని పేర్కొన్నారు.

నూతన తహసీల్దార్ హేమ బాధ్యతల స్వీకరణ..

నవతెలంగాణ-చిట్యాల:

మండల నూతన తహసీల్దారుగా ఎస్.హేమ బాధ్యత లు స్వీకరించారు. ఇక్కడ పనిచే సిన తహసిల్దార్ ఖాజామొహీ నుద్దీన్ కలెక్టరేట్ కు బదిలీ కాగా అతని స్థానంలో పలిమెల తహ సిల్దార్ గా పనిచేస్తున్న హేమను జిల్లా కలెక్టర్ నియమించారు. ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రామచంద్రరావు ఆర్ఐ జూనియర్ అసిస్టెంట్ లు లక్షణామూర్తి, దేవేందర్ రెడ్డి, సిబ్బంది సరస్వతి, శ్రీనివాస్, సమ్మయ్య సతీష్, రాజు తదితరులు నూతన తహసీల్దార్‌ను స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు.

తాడిచెర్లలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

వీధి దీపాలు ఏర్పాటు చేయాలి

అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేష్

నవతెలంగాణ-మల్హర్ రావు



గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో అంతర్గత రోడ్లన్ని బురదమయం కావడంతో పాటు రోడ్లకు ఇరువైపులా చెత్త, చెదారంతో దుర్వాసన వేదజల్లుతొందని, వెంటనే పారిశుధ్యం పనులు చేపట్టాలని అంబేద్కర్ సంఘం భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేష్ శనివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో అంతర్గత రోడ్లన్ని చిన్నపాటి కుంటలను తలపించేలా మారాయని, పలు వార్డుల్లో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో చికటి మయంతో, విష పురుగులతో ప్రమాదాలు సంభవించే ప్రమాదం పొంచి ఉందన్నారు. రాత్రిళ్ళు ప్రజలకు ఏదైనా ఆపద వచ్చి హాస్పిటల్ కు చీకటిలో బయటికి వెళ్ళడానికి జంకుతున్నారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు స్పందించి వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు, రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా, దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టి వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చెల్లేందుకు, తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు.

సీపీఆర్ ప్రక్రియపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

సీపీఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్‌లో డా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీపీఆర్ పునర్జన్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అకస్మాత్తుగా పడిపోయిన వ్యక్తులకు తక్షణమే సీపీఆర్‌తతత అందించడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఎలాంటి కారణం కనీసం గుర్తించడానికి కూడా అవకాశాలు లేకుండా అకస్మాత్తుగా పడిపోతే అది గుండెపోటుకు కారణమని గుర్తించి తక్షణం సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు సీపీఆర్ ప్రక్రియ నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితిల్లో సీపీఆర్ చేయడం ద్వారా ప్రాణాలు కాపాడేందుకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు సీపీఆర్ ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా గుండెపోటుకు గురైన వ్యక్తులకు సీపీఆర్ చేయు విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అంబులెన్సు వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ ఉండాలని తెలిపారు. గుండెను ఒత్తిడి చేయడంతో పాటు నోటి నుండి శ్వాసను అందించాలని, అలాగే గడ్డాన్ని తలను క్రిందకు పైకి కదిలించాలని తెలిపారు. అనంతరం సీపీఆర్ ఎలా చేయాలో నమూనా చేసి చూపించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణ రావు, డిఆర్డీఓ నరేష్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు నవీన్, వైద్యులు డా ప్రవీణ్, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపేట ఎస్సీ కాలనీలోని.. సమస్యల పరిష్కారానికి కృషి..

భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు పరిశీలనకు కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడీవోసీ కార్యాలయంలో రెవెన్యూ, సింగరేణి అధికారులతో గుర్రంపేట గ్రామంలో సింగరేణి సంస్థ ఉపరితల గని వల్ల ఏర్పడుతున్న సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌అండ్ బి, వ్యవసాయ శాఖ, పంచాయతి అధికారి, పరిశ్రమల శాఖ జీఎం, కాలుష్య నియంత్రణ మండలి, పర్యావరణ శాఖ, ఆర్డిఓ ఎంపిడిఓ, ఆర్డీఓ, ఎంపిడిఓలతో కమిటీ ఏర్పాటు చేశామని, అట్టి కమిటీ గ్రామంలో పర్యటించి 15 రోజుల్లో నివేదిక అందచేయాలని ఆదేశించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామశివారు ఎస్సీ కాలనీ ప్రజలు సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఉపరితల ఘని వల్ల ఇళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని, బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్ద రాళ్లు వస్తున్నాయని భయబ్రాంతులకు గురవుతూ జీవనం సాగించాల్సి వస్తుందని తమకు న్యాయం చేయాలని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నివేదికలు అందచేయాలని పేర్కొన్నారు. బ్లాస్టింగ్ ప్రభావంతో ఏ మేరకు నష్టం వాటిల్లుతుందో, అంచనా వేసి కమిటీ పూర్తి నివేదికను అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్ శ్రీనివాసరావు, సింగరేణి జీఎం హబీబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కేటీకే ఓసీ-3 యూజీ సీమ్-2 ప్రైవేటీకరణకు కుట్ర..

సింగరేణికి పొంచి ఉన్న ప్రమాదం

ఎఐటీయూసీ నాయకులు మోటపలుకుల రమేశ్

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసీ-3 యూజీ-2 సీమ్ ప్రైవేటీకరణ కు యాజమాన్యం కుట్ర జరుగుతోందని, కొత్త గూడెం కార్పోరేట్ లో అప్రూవల్ నోట్ సిద్ధం గా ఉందని , తద్వారా సింగరేణి మనుగడకు ప్రమాదం పొంచి ఉందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటీయూసీ) భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి ఏరియా. కేటికే ఓసి త్రీ యూజీ గనిలో అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ మధుగాని విజయేంద్ర అధ్యక్షతన ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌కు రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కేటీకే ఓసి 3 యూజీ గనిలోని 2-సీమ్ ప్రైవేటీకరణ చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు . దీనివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు నష్టం వాటిల్లేలాగా ప్రైవేటీకరణ చేస్తున్న తరుణంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీత ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్న కూడా వాటిని పట్టించుకోకుండా సింగరేణి యాజమాన్యం 2-సీమ్ ప్రైవేట్ పరంచేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రైవేట్ పరం నిర్ణయాల వల్ల కార్మికులకు, సింగరేణి సంస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదన్నారు. కావున దీన్ని విరమించుకోకపోతే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే యాజమాన్యం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గని మేనేజర్ .భానుప్రసాద్‌కు మెమోరండం అందజేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, బ్రాంచ్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాస్, పిట్ కార్యదర్శి ఎల్.శంకర్, పిట్ కమిటీ గౌరవ అధ్యక్షులు సంగె శ్రీనివాస్, మైన్స్ కమిటీ సభ్యులు,సేఫ్టీ కమిటీ సభ్యులు, టెంపుల్, క్యాంటీన్ కమిటీ సభ్యులు, షిఫ్ట్ ఇంఛార్జిలు, అసిస్టంట్ షిఫ్ట్ ఇంఛార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. త

ఉపాధ్యాయ సంఘాల సభ్యత్వానికి రాజీనామా చేసిన మోడల్ స్కూల్ టీచర్లు



నవతెలంగాణ-గణపురం

గ్రామీణ స్థాయి విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న సంకల్పంతో ఉమ్మడి రాష్ట్రంలో నెలకొల్పిన మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో విధులు నిర్వహిస్తున్న టీజీటీ, పీజీటీ ఉపాధ్యాయులు శనివారం ఉపాధ్యాయ సంఘాలైన పీఆర్‌టీయూ, యూటీఎఫ్, టీఎమ్ఎస్ టీప, పీఎంటీప, టీఎంఎస్‌టీఎఫ్ తదితర సంఘాల్లో ఉన్న ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. 11 సంవత్సరాలుగా ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బదిలీలు కావడం లేదని, జీతభత్యాలు 010 పద్దు ద్వారా అందడం లేదని, కారుణ్య నియామకాలు,హెల్త్ కార్డులు వర్తింప చేయకుండా తాత్సారం జరుగుతున్నా ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమకు న్యాయం చేయడం లేదని నిరసనగా ముకుమ్మడిగా అన్ని కార్మిక సంఘాలకు రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులు లావణ్య నలుబాల సుమన్, రాజేంద్రప్రసాద్, చైతన్య కుమార్, నవీన్, బాలస్వామి, భాస్కర్‌రావు, సదానందం, భవాని, దేవిక, దేవి, శ్రీలత, లావణ్య, శ్వేత తదితరులు ఉన్నారు.త

మా పిల్లలను కోతుల బెడద నుంచి రక్షించాలి

ఎంఈవోకు వినతిపత్రాన్ని అందజేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

పట్టించుకోని ఎంఈవో...ఆందోళనలో విద్యార్థులు


నవతెలంగాణ-మల్హర్ రావు.



కోతుల బెడద నుంచి మా పిల్లలను రక్షించాలని తల్లిదండ్రులు మండల విద్యాధికారికి 20న వినతిపత్రాన్ని అందజేశారు. ఎంఈఓ మాత్రం వారి వినతిని పట్టించుకోలేదు. పూర్తి వివరాల ప్రకారం మండలంలోని కొయ్యూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిత్యం కోతల బెడద ఎక్కువైపోవడంతో విద్యార్థులు పాఠశాలకు రావాలంటే జంకుతున్నారు. పాఠశాలలో చెట్లపై కోతులు తిష్టవేసి విద్యార్థులపై దాడులు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి. విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులను పలుమార్లు విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఆ చిన్నారులు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. వెంటనే పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అరవెండి పద్మ, తల్లిదండ్రులు ఎడ్ల రవికుమార్, డి.ఇన్‌సాన్, చెద సమ్మయ్య, సంతిసపు రాజిరెడ్డి, జాఫర్ ఖాన్, కొమురోజు శ్రీనివాస్‌చారి, లకావత్ రాజేందర్ తదితరులు ఈనెల 20న పాఠశాలలో చెట్ల కొమ్మలను తొలగించాలని, కోతుల బెడద నుంచి మాపిల్లలకు రక్షించాలని మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు.తల్లిదండ్రుల విజ్ఞప్తిని ఎంఈఓ ఏ మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హం. కోతులతో పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగితే కాని పట్టించుకోరా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

త్రిపుర శ్రీ శివానందకు గౌతమీ నంది అవార్డు ప్రధానం

నవతెలంగాణ -కోల్ బెల్ట్ :



జయశంకర్ భూపా లపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఐ ఎన్‌టీయూసీ నాయకుని గారా లపట్టి త్రిపుర శ్రీశివా నందకు భరతనాట్యంలో జాతీ యస్థాయి గౌతమీనంది ప్రకటిం చడం పట్ల సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్ టీయూసీ) భూపా లపల్లి బ్రాంచి ఉపాధ్యక్షులు జోగ బుచ్చయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆది వారం త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్‌లో విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, శ్రీ గౌతమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో శివానంద భరతనాట్యంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, సేవ చేస్తున్నందుకు గాను అందుకోనుంది.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి తగ్గిన వరద..

85 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి, ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి సోమవారం మేడిగడ్డ బ్యారేజ్ కి 5 లక్షల 39 వేల 200 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 9 600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో వదులుతున్నారు పరిశీలిస్తున్నారు. వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత తగ్గే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద తగు ముఖం పట్టి 9 అడుగులు తగు ముఖం పట్టింది.



ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే ఆదుకుంటాం..

మనూస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్

స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ఇబ్బందుల్లో ఉండి తమను సంప్రదిస్తే ఆదుకుంటామని మనుస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్ స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా నాచారం గ్రామానికి చెందిన మజార్‌ఉస్సేన్ కు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 నెలలుగా మెదడు లో రక్త స్రావం, పక్షవాతంతో బాధపడుతున్నారని, ఇప్పటి వరకు కొంత అప్పు చేసి 7 లక్షల రూపాయలు హాస్పిటల్ ట్రీట్‌మెంట్‌కు కట్టారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరు మందులు కూడా కొనుక్కోవడానికి స్థోమత లేని వీళ్ళ గురించి తెలుసుకొని మనూస్ హెల్పింగ్ హాండ్స్ ఫర్ ఆర్ఫాన్ చిల్డ్రన్ అనే స్వచ్ఛంధ సంస్థ ముందుకు వచ్చి జనవరి 2024నుండి ఇప్పటి వరకు ప్రతి నెల వీళ్ళకి సరిపడా మందులను అందజేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.22 వేల మందులను అందించడం జరిగింది అన్నారు. మునుముందు ఇలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారిని ఆదుకుంటామని తెలిపారు. పూర్తి వివరాలకై సంస్థ ఫోన్ నంబర్ 8790005140 ను సంప్రదించాలని సూచించారు.

వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జయశంకర్ ఫౌండేషన్

52 మందికి కంటి శస్త్రచికిత్సలు

చైర్మన్ అయిలి మారుతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలం కేంద్రంలో ప్రొ ఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మహదే వ్‌పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. అలాగే కంటి సమస్యతో బాధపడే నిరుపేద వృద్ధులు సుమారు 50 మందికి ఈ క్యాంపుకు రావడం జరిగిందని, వీరిని సోమవారం సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిని కంటి ఆపరేషన్ కొరకు కరీంనగర్ కంటి ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయిస్తామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కంటి స్పెషలిస్ట్ డాక్టర్ దత్త గౌడ్, డాక్టర్ సహాయకులు షంషేర్ ఫౌండేషన్ సభ్యులు బల్ల శ్రావణ్, చింతకింది రాజు, నేన్నాల మల్లికార్జున్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి గౌతమినంది అవార్డుకు ఎంపికైన నృత్య కళాకారిణి వెనీషా

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జాతీయస్థాయి గౌతమి నంది అవార్డుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన నృత్య కళాకారుని ఉరుగొండ వెనిషా ఎంపికైనట్లు విశ్వ విఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ అవార్డుల ఎంపిక కమిటీ సభ్యుడు డాక్టర్ ఎస్ఆర్వీ వెంకటేష్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అతి చిన్న వయసులోనే భరత నాట్యం పట్ల ఎంతో ఆసక్తి చూపుతూ జిల్లా స్థాయిలో వివిధ నాట్య ప్రదర్శనలు చేసిన తన కళా నైపుణ్యాన్ని గుర్తించిన విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ. విశ్వ విఖ్యాత కీర్తి పురస్కారాలు-2024 సంవత్స రానికి గాను జయశంకర్ జిల్లా టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన ఊరుగొండ వెనీషాను జాతీయ స్థాయిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పురస్కారాన్ని నేడు హైదరాబాద్ వేదికగా త్యాగరాయ గాన సభ (మెయిన్ హాల్) లో చిక్కడపల్లి, హైదరాబాద్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకుంటారని పేర్కొన్నారు. చిన్న వయసులో కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న చిన్నారి వెనీషాను బంధు మిత్రులతో పాటు గ్రామస్థులు అభినందించారు.

21 అడుగులకు చేరిన గణప సముద్రం నీటిమట్టం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని గణప సముద్రం చెరువు శనివారం నాటికి 21 అడుగులకు నీరు చేరుకుంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భాగుద్దిపేట చెరువు బుద్ధారంలోని వంగపల్లి వాణి చెరువులు మత్తడి పడుతుండడంతో ఆ నీరంతా గణప సముద్రం చెరువులోకి వస్తున్నాయి. దీంతో ఒక్కసారిగా నీటిమట్టం పెరిగింది. 30 అడుగులకు చేరితే చెరువు మత్తడి పడే అవకాశం ఉంది. మరో 9 ఫీట్లు చేరితే మత్తడి పడుతుంది. చెరువు నిండడంతో ఆయకట్టు రైతులు ముమ్మరంగా వరి నట్లు వేస్తున్నారు.

నవతెలంగాణ
సమస్త తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం జులై 28, 2024 www.navatelangana.com

చెట్లతోనే వాతావరణం సమతుల్యత

● అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

నవతెలంగాణ-లింగాలగణపురం



చెట్ల పెంపకంతోనే వాతావరణంలో సమతుల్యత ఏర్పడి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఏనాబావి గ్రామ సమీపంలోని పిట్టలగూడెంలోని టెక్స్‌టైల్‌పార్క్ ఆవరణలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకం అందరు బాధ్యతతంగా చేపట్టాలని నాటిన ప్రతి ఒక్కరు సంరక్షిత బాధ్యత అందరిపై ఉందన్నారు. మొక్కల పెంపకం లక్ష్యాలను పూర్తి చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ మొగులప్ప, మండల ప్రత్యేక అధికారి లత, తహశీల్దార్ వినయలత, ఎంపీడీవో జలంధర్‌రెడ్డి, ఎంపిఓ మల్లికార్జున్, ఐకెపి ఏపీఎం శంకరయ్య, సీసీలు శ్రీమతి, శ్రీకాంత్‌రెడ్డి, ఫీల్డ్‌అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా తాటికొండ-క్రిష్ణాజీగూడెం రోడ్డు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



తాటికొండ-క్రిష్టాజీగూడెం మధ్యఉన్న బీటీ రహదారి పూర్తిగా గుంతలుపడి అధ్వానంగా తయారైంది. అటుగా వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫతేపూర్, ఇతర తండాల నుంచి తాటికొండ గ్రామానికి నిత్యం ప్రజలు కనీస అవసరాలకు వస్తుంటారు. రోడ్డు ఈ తీరుగా మారడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

విజయ డైరీని సద్వినియోగం చేసుకోవాలి

● జిల్లా డైరెక్టర్ పి.సత్యనారాయణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



విజయ డెయిరీని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ పాడిపరిశ్రమ సహకార సంస్థ జిల్లా డైరెక్టర్ పి.సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన డివిజన్ కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ డైరీకి పాలు తెచ్చే పాడి రైతులు శ్రీనిధి ద్వారా మహిళా సంఘాల సభ్యులైన, మహిళలకు రెండు పాడి గేదెలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు పెండింగ్‌లో ఉన్న పాలబిల్లులు కూడా త్వరలోనే అందేలా చూస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. తొలిసారిగా కేంద్రానికి వచ్చిన డీడీ సత్యనారాయణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రిష్టాజీ గూడెం, శివునిపల్లి, రాఘవాపురం సొసైటీ అధ్యక్షులు సాదం రమేష్, లక్ష్మీ నారాయణ, కుమారస్వామి, జిల్లా మేనేజర్ కె.హరిక్రిష్ణ, మేనేజర్ శివప్రసాద్, జి.లింగారెడ్డి, సూపర్‌వైజర్ ఉదయ్, నీల రామన్న, ఉదయ్, పాడిరైతులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రవి

నవతెలంగాణ-బచ్చన్నపేట



కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా బచ్చన్నపేటకు చెందిన కూరాకుల రవిని నియమిస్తూ కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నునావత్ సుమన్‌నాయక్ తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ఆదేశాల మేరకు పార్టీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి చేతుల మీదుగా శనివారం నియామక పత్రాన్ని అందించారు. అదేవిధంగా జనగామ జిల్లా ఎస్టీ సెల్ కో-ఆర్డినేటర్‌గా కూరాకుల సుభాష్, బచ్చన్నపేట మండల ఉపాధ్యక్షులుగా మానుపాటి యాదగిరి, చావన్‌రమేష్, కో-ఆర్డినేటర్లుగా ఉపేందర్, రాంనర్సయ్య, నర్సింహులు, సభ్యులుగా లక్ష్మణ్, రమేష్, హరికృష్ణలను నియమించారు. ఈ కార్యక్రమంలో మాసాపేట రవీందర్ రెడ్డి ,జిల్లా సందీప్, అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, నిమ్మ కరుణా కర్‌రెడ్డి, దాసరి శ్రీనివాస్ రెడ్డి, జంగిలిస్వామి, హరికృష్ణ, అశోకు, కొండయ్య, సిద్ధులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని లక్ష్మీనారాయణపురం- విసునూరు గ్రామాల మధ్య ఈనెల 10న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పనులకు వెళ్లి ఆటోలో వస్తున్న గూడ జయలక్ష్మి (37) మండలంలోని సిరిసన్నగూడెం గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో జయలక్ష్మి కాలు విరగడంతో పాటు తీవ్రంగా గాయపడగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు నిమ్స్ ఆసు పత్రికి తరలించారని ఆయన తెలిపారు. మృతురాలి భర్త రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకున దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. జయలక్ష్మి మృతితో లక్ష్మీనారాయణపురంలో విషాదం నెలకొన్నది.

ఏఎన్‌ఎం పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో బచ్చన్నపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్‌ఎంకు దరఖాస్తులకు ఆహ్వానం కొరకు పాఠశాల ప్రిన్సిపల్ గీత తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యార్హతతో ఏఎన్‌ఎం ట్రైనింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని అన్నారు. మండల కేంద్రానికి చెందిన మహిళలు మాత్రమే అర్హులని తెలిపారు. సోమవారం రోజున కస్తూరిబా విద్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశవపూర్ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం విజయ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు పునర్జన్మనుఇస్తారని కొనియాడారు. ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని ఎక్కడ ఉన్నా అంకితభావంతో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.చలపతిరెడ్డి, పి.యాదగిరి, అన్నపూర్ణ, లలిత, తిరుపతిరెడ్డి, సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

రహదారి పక్క చెట్లు అక్రమంగా నరికివేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఎలాంటి అనుమతులు లేకుండానే పెద్దచెట్టును బచ్చన్నపేట నుండి ఆలేరుకు వెళ్లే రహదారిలో శనివారం కాశీనగర్ వద్ద చెట్టును నరికిన సంఘటన చోటుచేసుకుంది. అటు పోలీసులు, ఇటు రెవిన్యూ, ఆర్‌అండ్‌బి అధికారులకు సైతం స మాచారం ఇవ్వకుండానే రహదారి పక్కనే ఉన్న చెట్లను నరికి వేయడంతో వృక్ష ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్టును నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వసతి గృహాల్లో సౌకర్యాలు మెరుగు పరచాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

వసతి గహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు మెరుగుపరచాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల వసతులపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమేష్, ప్రణయ్, నవీన్, శివ, గణేష్, భరత్ పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పనిసరి : జెడ్పీ సీఈవో

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



గుండెపోటుతో పోతున్న ప్రాణం పోతున్న వ్యక్తులను సీపీఆర్ చేసి రక్షించవచ్చని దీనిపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జెడ్పీ సీఈవో అనిల్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డీఎంహెచ్ఓ డాక్టర్ హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి సీపీఆర్ విధానంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి సిపిఆర్ విధానంపై వైద్యులచే శిక్షణ ఇప్పించారు. అనంతరం జెడ్పీ సీఈవో మాట్లాడుతూ హఠాత్తుగా గుండెపోటు రావడంతో పడిపోయిన వారికి సిపిఆర్ ప్రాథమిక చికిత్సలా పనిచేస్తుందని, ప్రాణాలను రక్షించిన వారవుతారన్నారు. అందుకోసం సిపిఆర్ విధానంపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని, ఆసక్తి ఉన్నవారికి అవగాహన పరచాలన్నారు. డాక్టర్‌లు ఆశ కార్యకర్తలకు సిపిఆర్ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్, డాక్టర్‌లు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు : జడ్జీ సుచరిత

నవతెలంగాణ-జనగామ

ర్యాగింగ్ చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జనగామ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సుచరిత హెచ్చరించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగాం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఏబీవీ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ సుచరిత ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు ద ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రొం సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ 2012 పై విద్యార్థినులకు వారి రక్షణపై అనేక రకాల ఉదాహరణలతో వారికి వివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ర్యాగింగ్ చేయ టము చట్టరీత్యా నేరమన్నారు. దానివలన పిల్లల భవిష్యత్తు పాడవుతుంది తెలిపారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తున్నట్లు అయితే వెంటనే ప్రిన్సిపాల్ కి లేదా కాలేజీ లెక్చరర్లకు తెలియజేయాన్నారు. బాలికలు ఇంటికి వెళ్లేటప్పుడు ఎవరు అనుసరిస్తున్నారో,అసభ్యంగా ఎవరు ప్రవర్తిస్తున్నారో చుట్టూ పక్కల వారిని గ్రహించాలని సూచించారు. ఒంటరిగా దూర ప్రయాణాలు చేస్తుంటే చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు నేర ప్రవత్తి లోకి దిగవద్దన్నారు.



చదువుపై శ్రద్ధ చూపమన్నారు. తల్లిదండ్రులు, పెద్దవాళ్లు, టీచర్లు అనుభవంతో చెప్తారు అది మన మంచికే అని, ఆలోచించండి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కనకరాజు, చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.రవీంద్ర, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ జోష్నా, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నేడు జనగామలో ఏసిరెడ్డి వర్ధంతి సభ

నవతెలంగాణ-జనగామ



నేడు జనగామ జిల్లా కేంద్రంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, సీపీఎం జనగామ ప్రాంత ఉద్యమ నిర్మాత అమరజీవి ఏసీ రెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతి సభ నిర్వహించనున్నారు.పట్టణంలోని నెహ్రూ పార్కు కామాక్షి ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో ఏసీరెడ్డి వర్ధంతి సభ జరగనుంది. అంతకుముందు ఆదివారం ఉదయం 11 గంటలకు స్థానిక క్రిస్టెన్ గ్రౌండ్ నుంచి ఆర్టీసీ చౌరస్తా, నెహ్రూ పార్కు మీదుగా కామాక్షి ఫంక్షన్ హాల్ వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా వరంగల్ ఖమ్మం నల్గొండ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్‌లు పాల్గొని ప్రసంగించనున్నారు. ఏసీరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభకు జిల్లాలోని సీపీఎం పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు ఉపాధ్యాయులు మేధావులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఈ సందర్భంగా కోరారు.

పాలకుర్తి రూరల్ : జనగామ జిల్లాకేంద్రంలో ఆదివారం నాటి ఏసిరెడ్డి నరసింహారెడ్డి గారి 33 వర్ధంతిని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, సిపిఎం పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం వారు 'నవ తెలంగాణ'తో మాట్లాడుతూ ఏసీరెడ్డి నరసింహారెడ్డి తాడిత పీడిత అణగారిన వర్గాల ప్రయోజనం కొరకు జీవితకాలం పోరాటం చేశారని గొప్ప నాయకుడు అని గుర్తు చేశారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత పాత్ర పోషించారన్నారు. తెలంగాణ రైతాంగ పోరాటం ద్వారా పది లక్షల ఎకరాల భూమి పంచుటలో ఉద్యమంలో చురుకైన పాత్రను నిర్వహించారని తెలిపారు. ఎర్రజెండా పోరాటపటిమను జనగామ ప్రాంతంలో విస్తరించుటకు క్రియాశీలక పాత్ర పోషించిన వారు నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం జనగామలో నిర్వహిస్తున్న అమర్ జీవి ఏసి రెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి సభకు వివిధ ప్రజా సంఘాల వారు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారుకోరారు.

దేవరుప్పుల : ఈనెల 28 జనగామ కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే కామ్రేడ్ ఎసిరెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతిని సభను విజయవంతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో శనివారం తెలిపారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే తెలంగాణ పోరాట యోధుడు జనగామ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎసిరెడ్డి నరసింహారెడ్డి 33వ వర్ధంతి సభకు విజయవంతం చేయాలని ప్రజాసంఘాలు,పార్టీ సానుభూతిపరులు అందరు అధిక సంఖ్యలో పాల్గొని కామ్రేడ్ నరసింహారెడ్డి ఆశయాలకు కొనసాగించాలని ఆయన కోరారు.

మహిళలు రాజకీయాల్లో రాణించాలి : ఝాన్సీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



మహిళలు రాజకీయాల్లో రాణించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. శనివారం మండల మహిళా విభాగం, సోషల్ మీడియా సమావేశాల్లో ఝాన్సీరెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీ లతో పాటు రైతు రుణమాఫీని విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మరుసటిరోజే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు మహిళలు పట్టుదలతో ముందుకు సాగి మహిళా సమాజాన్ని చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు రాజకీయంగా అభివద్ధి చెందినప్పుడే సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సోషల్ మీడియా చురుకుగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్ష, కార్యదర్శులు బండిపెల్లి మనెమ్మ నాగమణి, మానస శారద, భాగ్య, బుజ్జమ్మ, శిరీష, లలిత తో పాటు మహిళలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు నమోదు చేసిన ఎస్సై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్



ఎస్ఎఫ్ఐ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే వెనక్కి తీసుకొని ఎస్ఐ శ్వేత పై చర్యలు తీ సుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్నరాథోడ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 7.3 శాతం నిధులు కేటాయించారని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ క్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేస్తూ ప్రయాణికులకు అడ్డుకున్నారని ఎస్సై శ్వేతా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మ భిక్షం లపై కేసులు నమోదు కక్ష పూరితంగా పెట్టారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్రఅన్యాయం జరిగిందని నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. తమ నిరసన వల్ల ఎవరికి ఇబ్బంది కలగలేదని స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ముందస్తు సమాచారం రెండుసార్లు అందించమని అయిన కూడా విద్యార్థుల కోసం న్యాయ మైన డిమాండ్ కోసం నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీ కి తొత్తుగా వ్యవరిస్తున్నారన్నారు. విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రజా పాలనలో కేసులు నమోదు అవుతున్నాయి అని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో దీక్ష, జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ చేపడుతామని హెచ్చరించారు.

డిప్యూటీ డిఎంహెచ్ఓ రవిరాథోడ్‌కు పితృవియోగం

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి వైద్యాధికారిగా పని చేసిన భూపాలపల్లి జిల్లా డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ రవి రాథోడ్ తండ్రి భూక్య దేశ్యనాయక్ గుండె పోటుతో తన స్వగ్రామం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో మృతి చెందడంతో శనివారం పాలకుర్తి మాజీ జెడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు, మాజీఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి రవీందర్రావు లతో పాటు మండలంలోని మాజీ ప్రజా పతినిధులు దేశ్యనాయక్ పార్థివ దేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ రవి రాథోడ్ ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు భూమా రంగయ్య వెంగళరావు, మురళీధర్ రెడ్డి, దొంతమల్ల గణేష్, మల్లేష్, కళింగరావు, రాజేశ్వరరావు, వేణు, కిషన్ నాయక్, పాపారావు లతోపాటు వైద్య సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు సిద్ధం : డీఎం స్వాతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న కాలంలో శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను అద్దెకిచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు డిపో మేనేజర్ ఎస్.స్వాతి శనివారం తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షితమైన ప్రయాణం ఉంటుందని, అతి తక్కువ ఖర్చుతో ప్రయాణికులు పెళ్లిళ్లకు, శుభకార్యాలకు, తీర్థయాత్రలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చని అద్దెబస్సుల కోసం జనగామ డిపోలో 9959226050, 7981951562, 7382852818 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణులకు మొండిచేయి

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో నాయి బ్రాహ్మణలకు మొండిచేయి చూపించారని నాయి బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి తేలుకంటి శ్రీనివాస్ మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిందే కాకుండ కాకిలె క్కల మాదిరిగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని మండి పడ్డారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిలకు రూ. 9200కోట్లు అంటుడొల్లతనం బయట పెట్టారన్నారు. బడ్జెట్ కేటాయింపులన్నీ అంకెల గారడీగా ఉన్నాయన్నారు.

ఎస్సైని కలిసిన గొల్ల, కురుమ సంఘం నాయకులు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సజన్ కుమార్ ను శనివారం గొల్ల, కురుమ సంఘం నాయకులు స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు . ఈ కార్యక్రమంలో మండల గొల్ల,కురుమ సంఘం నాయకులు తోటకూరి పాండు కష్ణ,దావెర అనిల్ కుమార్,భూమండ్ల కుమార్, జక్కుల గంగరాజు,సోమయ్య,రాసాల ఐలయ్య,మల్లయ్య, నీలారపు మహేష్, ఎల్లబోయిన భిక్షపతి, కంచర్ల ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ప్రయోజనం

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావచ్చునని జిల్లా ఉద్యాన శాఖ అధికారి కేఆర్.లత అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శనివారం మండలంలోని పోచన్నపేటలో చింతల విజయలక్ష్మి చింతల అపర్ణ, చింతల రమ్య పొలంలో 14 ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ ఫామ్ మొక్కలు మెగా ఆయిల్‌ఫామ్ ప్లాంటేషన్ చేశారు. ఆసక్తి గల రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకోసం ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆయిల్ ఫామ్ ఇంచార్జ్ హదస్స, హార్టికల్చర్ ఆఫీసర్ రవికాంత్, ఏఓ హారిక, ఫీల్డ్‌ఆఫీసర్ శశి, రైతులు జనార్ధన్ రెడ్డి, బాలచందర్, మల్లేష్, నారాయణ, బాలయ్య, శివరాములు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమా కు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం

రైతు బీమా కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని ఏఓ వెంకటేశ్వర్లు తెలి పారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు బీమా కు సంబంధించి కొత్త పాస్ బుక్స్ వారికి , పాత పాస్ బుక్ ఉండి గతం లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని వారు ఆగస్టు 5వ తేదీలోపు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

ఫర్టిలైజర్ షాపు యజమాని ఆత్మహత్య

నవతెలంగాణ-పాలకుర్తి



ఆర్థిక ఇబ్బందులతో ఫర్టిలైజర్ షాపు యజ మాని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం పాలకుర్తిలో నెలకొన్నది. ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పాలకుర్తి గ్రామానికి చెందిన సలేంద్ర సోమశేఖర్ (32) ఫర్టిలైజర్ షాపు నిర్వహిస్తూ రూ.20 లక్షలు ఉద్దెర ఇవ్వడంతో అవి తిరిగి రాకపోవడంతో ఆర్థికంగా నష్టపోయాడు. ఈ విషయంపై ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు జరిగాయని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడని తెలిపారు. మృతుడి తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

వ్యాపారి ఆత్మహత్యకు కంపెనీల ఒత్తిడే కారణమా ?

ఫర్టిలైజర్ షాపు నిర్వహణకు సోమశేఖర్ రూ. 20లక్షల పెట్టుబడులు పెట్టి రైతులకు ఎరువులు పురుగుల మందులు ఉద్దెర లో అందించాడని తెలిసింది. దీంతో రైతులు సకాలంలో డబ్బులు చెల్లించక పోవడంతో పలు కంపెనీల నిర్వహకులు ఫర్టిలైజర్ యజమాని సోమశేఖర్ పై డబ్బులు చెల్లిం చాలని ఒత్తిళ్లు తీసుకువచ్చారని సమాచారం. ఆ కంపెనీలకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో ఉమ్మడి జిల్లా లోని ఓ కంపెనీ నిల్వ ఉన్న స్టాక్‌ను తీసుకు వెళ్లిందని తెలిసింది. కంపెనీల డీలర్లు నిత్యం డబ్బుల కోసం రావడంతో భార్యభర్తల మధ్య జరిగిన గొడవలు ఆత్మహత్యకు దారితీశాయని సమాచారం. సోమశేఖర్ మృతి పట్ల ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సోమశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

కర్రతో ఇద్దరిపై దాడి

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని సీత్యాతండాలో గుగులోత్ మాన్ సింగ్ అతని తల్లి తారమ్మ పై ఈ నెల నాలుగో తేదీన గూగులోత్ ఉపేందర్,దేవేందర్ లు కర్రలతో కొట్టగా వారిపై ఈ నెల ఐదున బాధితుల పిర్యాదు మేరకు కేసు నమోదు అయినది.ఈ సందర్భంగా ఎస్సై సజన్ వారిని శనివారం అదుపులోకి తీసుకుని జనగామ కోర్టులో హాజరు పరుచగా కోర్టు వారికి 14 రోజుల రిమాండ్ విధించినది అని ఆయన తెలిపారు.ఇకపై మండల పరిధిలో ఎవరు అయిన గొడువలు చేసిన్నట్టు అయితే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడాతాయని అన్నారు.

సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-పాలకుర్తి



సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు కొనుసోతు ప్రవీణ్‌నాయక్ గిరిజనులను కోరారు. శనివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం జిల్లా కార్యదర్శి లావుడియా అనిల్ చౌహాన్ తో కలిసి మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9న హైదరాబాదు సరూర్‌నగర్ లోని గల బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగే రాష్ట్ర మహాసభల్లో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలతో పాటు, గిరిజనులపై జరుగుతున్న దాడులు,అన్యాయాలపై మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కునుసోతు బిక్షపతి బానోత్ రఘునాయక్ కూనుసోతు హుస్సేన్, జాటోతు బాలాజీ, ముడవత్ సోమేశ్, ముడావత్ శ్రీకాంత్ , బానోతు శ్రీధర్, ముడావత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అర్చక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్రంలోని దేవాలయాల్లో ఐదేళ్లు అర్చక, ఉద్యోగులుగా పూర్తి చేసుకున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అర్చక ఉద్యోగుల జే ఏసీ రాష్ట్ర కన్వీనర్ డివిఆర్ శర్మ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం హైదరాబాద్ లో గల సెక్రటేరియట్లో అర్చక ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డివిఆర్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకుల బదిలీలను రద్దు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. అర్చకుల బదిలీలను రద్దు చేసినందుకు రాష్ట్రంలోని ప్రతి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మంత్రుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించాలని అర్చకులను డివిఆర్ శర్మ ఆదేశించారు. ఒకేశాఖ ఒకేవిధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఆలయాల పేరున ఉన్న ఆలయ భూములను పరిరక్షించు కోవడంతో పాటు వాటిని కాపాడుకునేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అర్చక ఉద్యోగులకు హెల్త్ కార్డులను అందజేయాలని, పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. అర్చక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనందశర్మ, ఉపాధ్యక్షులు సత్యం, వీరభద్రం, వెంకటేశ్వర్లు, చక్రధరాచార్యులు, నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు లయన్స్ క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి

నేడు పాలకుర్తిలో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేయనుంది. లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి పూర్వ కమిటీ నుండి బాధ్యతలు స్వీకరించనున్నారు. కమిటీ అధ్యక్షులుగా గూడూరు మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, కార్యదర్శిగా తొర్రూరు గ్రామానికి చెందిన చిదురాల మహేందర్, కోశాధికారిగా పాలకుర్తికి చెందిన పబ్బ సంతోష్ లను లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ప్రకటించినది లయన్స్ క్లబ్ నిర్వాహకులు డాక్టర్ మంద బుచ్చిరెడ్డి శనివారం తెలిపారు.



గిరిజన సంక్షేమ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలి

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు

నవతెలంగాణ-గూడూరు

గిరిజన సంక్షేమ శాఖాధికారులపై చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా డీడీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులతో కూడిన షెడ్యూల్ విడుదల చేసి టీజీ ఆన్‌లైన్‌కు అప్పగించడం జరిగింది. ఆయా ఉపాధ్యాయులు ఆన్‌లైన్ అప్లికేషన్ చేసుకోవడం జరిగింది. అనంతరం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయుల హార్డ్ కాపీని సంబంధిత డ్రాయింగ్ ఆఫీసర్ పరిశీలించి జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారికి పంపించాలి అలా కాకుండా నామమాత్రంగా పరిశీలన చేసి పంపించడం జరిగింది. గిరిజన సంక్షేమ శాఖ సంబంధించిన అధికారులు కూడా పూర్తి ఆధారాలతో పరిశీలన చేయకుండానే పోర్టల్ లో అప్‌లోడ్ చేయడం జరిగింది. అలా చేయడం వలన తాత్కాలిక సీనియార్టీ జాబితాలో అవకతవకలు ఏర్పడ్డాయని, వాటిని సవరణ చేసి తుది సీనియార్టీ జాబితా ప్రవేశపెట్టాలని, లేనిపక్షంలో అవకతవకలకు కారణమైన సంబంధిత డి డి వోలు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారులపై చర్యలు తీసుకోవడానికి గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఏటీఏ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, రాష్ట్ర నాయకులు సువర్ణపాక పాపారావు, ధనసరి పాపయ్య, ధనసరి సాంబయ్య, ధనసరి రమేష్, గట్టి శ్రీనివాస్, ముయ్యబోయిన వెంకన్న, మేడ వెంకన్న, రేగ సాంబయ్య, రాజేందర్, శంకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఆకస్మిక గుండెపోటు దారులను రక్షించాలి: డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-మహబూబాబాద్



ఆకస్మికంగా గుండెపోటుకు గురయ్యేవారిని రక్షించేందుకు విద్యార్థులు తగిన విధంగా స్పందించాలని డీఎంహెచ్‌వో కళావతి బాయి అన్నారు. శని వారం ప్రపంచ కార్డియో పల్మోనరీ రిససిటేషన్ దినోత్సవాన్ని ు పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని నలంద డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్‌సీఏ) అనేది గుండె లయ అపక్రమంగా మారడం కారణంగా గుండె పనులు ఆకస్మికంగా కోల్పోవడం వల్ల శ్వాస ఆగిపోతుందని అటువంటి వ్యక్తి స్పృహ కోల్పోతాడని, తక్షణ నిర్వహణ లేనట్లయితే ఆకస్మిక గుండె పోటు వ్యక్తి మరణానికి దారి తీస్తుందన్నారు. ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ కోసం అత్యవసర నిర్వహణలో కార్డియోపల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ (ఎఈడీ) ఉంటాయి. వేగంగా సరైన వైద్య సంరక్షణ అందించడం వల్ల బ్రతికే అవకాశం సాధ్యమవుతుందని తెలుపుతూ, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ ఛాతీ దగ్గర నొక్కడం మరియు రెస్క్యూ శ్వాసలు ఒకదాని తరువాత ఒకటి ఇవ్వాలని, ఇవి అత్యవసర వైద్య సేవలు అందే వరకు శరీరమంతా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని ప్రసరింపజేయడంలో సహాయపడుతుందని తెలిపారు. కార్డియోపల్మోనరీ రిససిటేషన్, ఆటోమేటెడ్ ఎక్స్టర్నల్ డీఫిబ్రిలేటర్ తక్షణమే నిర్వహించబడితే సడెన్ కార్డియాక్ అరెస్ట్ (ఎస్‌సీఏ) నుండి బ్రతికే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని, వాస్తవానికి, కార్డియో పల్మోనరీ రిససిటేషన్ (సీపీఆర్) డిఫిబ్రిలేషన్ త్వరగా ప్రారంభించడం వల్ల 50 శాతం వరకు బ్రతికే అవకాశం రేటును మెరుగుపరుస్తుందని అధ్యయనాలు సూచిస్తున్నాయని తెలిపారు. ఈకార్యక్రమంలో నలందా కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఇన్ చార్జ్ డిపిహెచ్‌ఎన్‌ఓ మంగమ్మ, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపిహెచ్‌ఈఓ వొబిలిశెట్టి రామకృష్ణ, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రసాద్, రవి, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్ష పదవికి విజయ్‌నాయక్ నామినేషన్..


నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మరిపెడ మండలం బాల్య తండాకు చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్, సహకారాలతో మహబూబాబాద్ లో శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా విజయ్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాల్లోని డోర్నకల్ నియోజవర్గ స్థాయి అన్ని మండలాల యూత్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గ స్థాయి అన్ని మండలాల్లోని మండల పార్టీ అధ్యక్షులు, చుట్టుపక్కల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అలాగే గ్రామ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. నూతన అధ్యక్ష పదవులకు, జిల్లా అధ్యక్షుల పదవులకు మండల అధ్యక్షుల పదవులకు టీపీసీసీ చర్యలు చేపట్టిన అందులో భాగంగా మహబూబాబాద్ అధ్యక్ష పదవికి విజయ్ నాయక్ జరుపుల ఆన్‌లైన్‌ద్వారా నామినేషన్ దాఖలు చేశారు . ఈఆన్‌లైన్ ఓటింగ్ ఆగస్టు 5వ తేదీ నుండి నుండి సెప్టెంబర్ 5 వ తారీకు వరకు ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్క ఓటరు మీ అమూల్యమైన ఓటు వేసి నాయకునిగా తనను గెలిపిస్తారని కోరుతున్నానన్నారు. .

రైతులతో సంఘం సమన్వయంతో మెలగాలి

ఫెర్టిలైజర్ పెస్టిసైడ్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-మరిపెడ



రైతులతో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో మెలగాలని మరిపెడ వ్యవసాయ శాఖాధికారి భూక్యా వీరా సింగ్ అభిప్రాయపడ్డారు. శనివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక రామ్‌లాల్ కాంప్లెక్స్ సందులో ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సంఘం నూతన సమావేశంలో ఏవో వీరాసింగ్ పాల్గొని మాట్లాడారు. రైతులు మీ దుకాణాల వద్దకు వచ్చినప్పుడు వారితో దురుసుగా మాట్లాడకుండా తెలియని విషయాలు వారికి తెలియపరచి రైతులతో సమన్వయం చేసుకోవాలని పెస్టిసైడ్స్ డీలర్లకు ఆయన సూచించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటిసారిగా తీసుకున్న తీర్మానాన్ని వారు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఫెర్టిలైజర్స్ అండ్ ఫెర్టిసైడ్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి మంగళవారం దుకాణాలు బంద్ పాటించటం జరుగుతుందని రైతులు గమనించాలని కోరారు. రైతులు మందులు కొనటానికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డులను, జిరాక్స్ పత్రాలు ఇవ్వాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలా ఇవ్వని వారికి మందులు ఇవ్వకూడదని అసోసియేషన్ నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. అనంతరం ఏవో వీరా సింగ్‌ను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈసమావేశంలో మరిపెడ మండలం ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాలం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి చల్ల హరీష్, కోశాధికారి జడల సురేందర్, ఉపాధ్యక్షులు ఉప్పల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి గొండ్రాల అంబరీష, ఉప కోశాధికారి గొండ్రల ప్రసాద్, సభ్యులు తల్లాడ రంగయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, బాలాజీ, నరసింహారెడ్డి, రమేష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.త

ఎంపీని బలరాం నాయక్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం:



మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ ను శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకురాలు భూక్య లక్ష్మీ, మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాధా, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ, సొసైటీ డైరెక్టర్ వేల్పుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

మంజూరైన పనులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన మున్సిపల్ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు మున్సిపల్ పరిధిలో గత ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రివ ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో మంజూరు కాబడి, ప్రారంభం కాని, అసంపూర్తిగా ఉన్న పనులను ప్రారంభించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ను తొర్రూరు మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి తో తొర్రూరు పట్టణం అభివృద్ధికి గాను మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు, కె.తారక రామారావు,మాజీ మున్సిపల్ శాఖామంత్రి ద్వారా ఎస్‌డీఎఫ్ రూ.25 కోట్లు, టీయూ ఎఫ్ఐడీఎస్ ద్వారా రూ.65 కోట్లు, మాజీ వైద్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు ద్వారా 100 పడకల ఆస్పత్రి మంజూరు తీసుకురావడం జరిగిందన్నారు. అయితే టీయూఎఫ్ ఐడీఎస్ మొదటి దఫాలో వచ్చిన రూ.20 కోట్లు పనులు పూర్తి అయినాయని, రెండవ విడత వచ్చిన రూ.20 కోట్లలో 11.25 కోట్లు మాత్రమే పనులు పూర్తయి మిగతా రూ.8.75 కోట్లు వరంగల్ రోడ్‌కు డివైడర్, ఆడిటోరియం పనులు టెండర్ అగ్రిమెంట్ అయినా కూడా పనులు జరగడం లేదని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ పర్యటనలో మంజూరు చేసిన ఎస్‌డీఎఫ్ రూ.25 కోట్లలో వివిధ వార్డులలో సీసీరోడ్లు, డ్రైన్స్ పనులు అవుతున్నాయని, పనులకు గాను మంజూరైన 72.60 లక్షలు, మున్సిపాలిటికి పారిశుధ్య నిర్వహణకు అవసరమైన వాహనాల కొనుగోలుకు రూ.2.08 కోట్లు మంజూరైనా టెండర్ ఇవ్వలేదన్నారు. మాజీ మున్సిపల్ శాఖా మంత్రి కేటీఆర్. తొర్రూరులో ప్రకటించిన సందర్భంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ.25 కోట్లలో మున్సిపల్ ఆఫీస్ బిల్డింగ్, చెరువు ట్యాంక్ బండ్, బతుకమ్మ ఘాట్ పనులు ప్రారంభం కాలేదన్నారు. డంపింగ్ యార్డ్‌కుమంజూరైన రూ.50 లక్షలకు ఇంతవరకు టెండర్ కాలేదని, వివిధ కుల సంఘాలకు గాను రూ.6 కోట్లతో మంజూరైన కమ్యూనిటీ భవనాల పనులు ప్రారంభం కాలేదని, మాజీ వైద్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావు తొర్రూరు పర్యటనలో ప్రకటించిన 100 పడకల ఆస్పత్రి అందరికి అందుబాటులో ఉండే విధంగా స్థానిక అమ్మాపురం రోడ్‌లో ఉన్న దేవాలయ భూములను ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారి ద్వారా పర్మిషన్ తీసుకుని అందులో నిర్మించాలని నిర్ణయించినా ఆ దిశగా ప్రయత్నం పనులు జరగడం లేదన్నారు. మాజీ మంత్రి దయాకర్‌రావు శాసనసభ ఎన్నికల ముందు శంకుస్థాపన చేసిన అమృత్ 2.0 పథకం పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. దుబ్బ తండా వద్ద పూర్తయి ఉన్న 280 డబుల్ బెడ్‌రూంలు ఇప్పటి వరకు అర్హులైన లబ్దిదారులను గుర్తించి పంపిణీ చేయలేదన్నారు. కావున దయచేసి టెండర్ అయిన పనులు ప్రారంభించేలా, మంజూరు అయిన పనులు రద్దు కాకుండా కొనసాగించి తొర్రూరు పట్టణ అభివృద్ధికి సహకరించగలరని వారు కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో తొర్రూరు మున్సిపల్, భారత రాష్ట్ర సమితి పార్టీ తొర్రూరు పట్టణ కమిటి ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ ఎన్నమనేని శ్రీనివాసరావు, గుగులోతు శంకర్, నాయకులు జైసింగ్, కర్ణ నాగరాజు, చెకిలేలా మణిరాజు, పేర్ల జంపా, దామోదర్ రెడ్డి, ఎంబిసి రాష్ట్ర అధ్యక్షుడు మహంకాళి భూపతి, ధరావత్ బాలు, కుమార్, మంగళపల్లి వినయ్, నిమ్మల శేఖర్, మారోజు నరేష్, మడిపెద్ది రాజేష్ తదితరులు ఉన్నారు.



జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతి

నవతెలంగాణ-గార్ల:

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయినా జర్నలిస్టు లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టుల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, జిల్లా నాయకులు తోడేటి రాములు డిమాండ్ చేశారు. టీయూడబ్ల్యూ జే(ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కమిటీ అధ్వర్యంలో ఏజెన్సీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తహాశీల్దారు కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతరాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు గత టిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో అనేక సార్లు వంచనకు గురైయ్యారని, జర్నలిస్టు లకు ఎలాంటి న్యాయం జరగలేదని చెప్పారు. ఇదిగో ఇండ్ల స్థలాలు, అదిగో ఇండ్లు అంటూ జర్నలిస్టులను మభ్యపెట్టి దశాబ్ద కాలం పాటు పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో జర్నలిస్టు లకు ప్రెస్‌క్లబ్ కార్యాలయం నిర్మాణానికి స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దారు రవీందర్‌కు అందించారు. తొలుత స్థానిక నెహ్రూ సెంటర్ నుండి తహాశీల్దారు కార్యాలయం కు వరకు ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, జర్నలిస్టులు రూపన్ శంకర్, నేలం శ్రీనివాస్, టి.కోండల్ రావు, డి.సతీష్, కె.ఈశ్వర్ లింగం, ఎం.శ్రీకాంత్, వి.నాగేశ్వరావు, తరుణ్, బి.సురేందర్, వి.వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

తైక్వాండోలో మెరిసిన శ్రీవివేకవర్ధిని పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



హైదరాబాద్ లో ఈనెల 21 జరిగిన అంతర్జాతీయ కుంగ్‌ఫూ కరాటే అండ్ తైక్వాండో పోటీల్లో మండలంలోని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు కందాల వర్షిని, తోకల సౌమ్యలు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శనివారం పాఠశాలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఈనెల 21 నుండి హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అండం-12 పోటీల్లో అందాల వర్షిని తోకల సౌమ్యలు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారన్నారు. పాఠశాలలో ఉత్తమ విద్యను అందించడమే కాకుండా క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం పట్టని బడ్జెట్‌లు..

సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు

నవతెలంగాణ-మహబూబాబాద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లలో కార్మికుల కనీస వేతనాలు, సంక్షేమం, ఇతర సౌకర్యాల గురించి ప్రస్తావించకపోవడం సరైంది కాదని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు విమర్శించారు. శనివారం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు అధ్యక్షతన జరిగినసీఐటీయూ జిల్లా వర్క్‌షాప్ లో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల కనీస వేతనం రూ.26 వేలు, కార్మికుల డిమాండ్‌లు అయిన లేబర్ కోడ్ రద్దు గురించి ప్రస్తావించలేదని, బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంభించిన కార్మిక వ్యతిరేక విధానాలపై సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సమ్మెల సందర్భంగా ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికుల కోసం ప్రకటించిన అంశాల గురించి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రస్తావించలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు కార్మికులను, ఉద్యోగులను, అసంఘటిత రంగ కార్మికులను, స్కీం వర్కర్లని నిరుత్సాహపరిచిందని తెలిపారు. బడ్జెట్



చర్చల్లో సవరణలు చేసి కార్మికుల యొక్క డిమాండ్‌లను పరిష్కరించేలా బడ్జెట్లను పార్లమెంట్, అసెంబ్లీలు ఆమోదించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, దుండి వీరన్న, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య, ధార, స్నేహబిందు, తాడబోయిన శ్రీశైలంలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

నవతెలంగాణ- దంతాలపల్లి



మహబూబాబాద్ జిల్లా దంతా లపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో డాక్టర్ ఎపిజే అబ్దుల్ కలాం అకాడమీ వ్యవస్థాపకుడు ప్రముఖ యువ కవి, పున్నమి వెన్నెల రచయిత మహబూబాబాద్ జిల్లా సైబర్ నేరాల నివారణ నిపుణుడు చిర్ర సతీష్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై యుద్ధం- సైబర్ నేరాలపై అవగాహన పెంచుకుందాం, సైబర్ నేరాలను నివారిద్దాం సరైన అవగాహనే సైబర్ నేరాల కు నివారణ అనే పోస్టర్ ని తొర్రూరు సీఐ సంజీవ్, దంతాల పల్లి ఇంచార్జి ఎస్సై రాజు ఎఎస్సై చందర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజానికి సరికొత్త సవాల్ ఈసైబర్ నేరాలని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలనిసైబర్ నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు..ఈకార్యక్రమంలో తొర్రూరు సిఐ రాజీవ్, దంతాలపల్లి ఇంచార్జి ఎస్సై రాజు , ఎఎస్సై చందర్, ఎపిజె అబ్దుల్ కలామ్ అకాడమీ వ్యవస్థాపకుడు, ప్రముఖ యువ కవి పున్నమి వెన్నెల రచయిత, మహబూబాబాద్ జిల్లా సైబర్ యోధుడు చిర్ర సతీష్, దంతాల పల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది రాజు, యాకన్న, భగ్గు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో .. కుక్కల బెడద నివారించాలి..



కలెక్టర్‌కు మున్సిపల్ పాలకమండలి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని కుక్కల బెడద నివారించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయ్ రామ్ మోహన్ రెడ్డి కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ఇటీవల కాలంలో కుక్కల బెడద వలన ప్రజలపై, చిన్న పిల్లలపై దాడుల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న దష్ట్యా పురపాలక సంఘం తరపు నుండి యానిమల్ బర్త్ కంట్రోల్ ద్వారా కుక్కల పెంపుదల, నియంత్రణ చేయడం జరుగుతున్నదన్నారు. అయినప్పటికీ తిరిగి వాటిని తీసుకువచ్చిన ప్రాంతాల్లో విడిచిపెట్టడం జరుగుతుందని, కావున కుక్కల వలన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు కుక్కలకు ఒక ప్రాంతంలో ఆవాసం ఏర్పాటు చేసి పట్టణంలో వేస్టేజ్ ఫుడ్ ను అందించి పట్టణం నుండి వాటిని పూర్తిగా అక్కడికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఈసందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్, వెటర్నరీ అధికారులతో సమావేశం నిర్వహించి సలహాలు, సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న వార్డు కౌన్సిలర్లు దండెబోయిన బుజ్జి వెంకన్న , భూక్య శ్రీను , దౌలాగర్ శంకర్, కోడి శ్రీనివాస్, అంబాల శివకుమార్, భూక్య రవిలు ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర ప్రభుత్వం అవ లంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధా నాలను ఎండ గట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలు పునిచ్చారు. శని వారం జమా ల్లపల్లి గ్రామ సీపీఐ(ఎం) శాఖ గ్రామ కార్యదర్శి ఎలికట్టి సైదులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీని వాస్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రజలను మోసం చేసి అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు సంవత్సరానికి రనికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయల ఇస్తామని, నల్ల డబ్బులు వెనక్కి తిరిగి తెస్తామని ఇంకా అనేక హామీలు అమలు కాకుండా మళ్ళీ మూడవ సారి అధికారంలోకి రావడానికి శ్రీరాముడిని అయోధ్యను వాడుకున్నారన్నారు. అనంతరం సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేయాలని కోరారు. గిరిజన జిల్లా ఆయన మానుకోటలో గిరిజన యూనివర్సిటీని నెలకొల్పాలన్నారు సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు ఈనెల 29న బయ్యారంలో జరిగే సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శిల జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు జరిగే సమావేశానికి సీపీఐ(ఎం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, ఎస్ వీరయ్యలుహాజరవుతారని తెలిపారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు చీపిరి యాకయ్య గ్రామ కమిటీ సభ్యులు దొడ్డ రాజేశ్వరి, ఎండీ నిజాం పత్తిరి సురేష్, మదీనా బొమ్మ గాని మహేష్, అక్కెనపల్లి అప్పయ్య, లక్ష్మణ్, బోడ సుభద్ర, పిట్టల తిరుపతమ్మ, వేముల సుభద్ర తదితరులు పాల్గొన్నారు

సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం..

టీజేఏ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝాన్సీరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-తొర్రూరు


తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ) మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పంతం సురేందర్ ఎంపికైన సందర్భంగా తొర్రూరు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డిని స్థానిక జర్నలిస్టు సంఘ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పంతం సురేందర్‌కు మిఠాయిని అందజేసి ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అరికట్టుటకు, నిరంతరం నిజమైన వార్తలు రాస్తూ సమాజ మార్పుకు కృతషి చేయాలన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమాజ శ్రేయస్సు కు దోహదపడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్



జిల్లా అధ్యక్షుడిగా సురేందర్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇచ్చిన బాధ్యతను కర్తవ్య దీక్షతో పనిచేసి సమాజంలో మంచి గుర్తింపును సాధించి, భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ స్థానిక జర్నలిస్టు నాయకులు ధర్మారపు యాకయ్య, పస్తం సాంబ, కొండ్లె ఉమేష్, జలకం శివ కుమార్, బట్టి అనిల్, మడి పెద్ది దిలీప్, బూరుగు శ్రీకాంత్, ఎండి బషీర్ గాదె కృష్ణ, మనోహర స్వామి , మంగళపల్లి నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న యువకుడు..

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి సమయంలో ఓ వృద్ధురాలు మతిస్థిమితం కోల్పోయి అంబేద్కర్ సెంటర్‌లో ఆకలి కోసం వచ్చే వారిని డబ్బులు అడుగుతుంది. వృద్ధురాలిని చూసిన ఇనుగుర్తి గ్రామానికి చెందిన వెంపటి సందీప్ ఆమెకు భోజన సదుపాయాన్ని కల్పించాడు. రాత్రి సమయంలో వర్షం కురవడం వలన తమ ఇంటి షెడ్డులోనే సేద తీర్చాడు. సందీప్ చేసిన సేవకు గ్రామస్తులు అభినందించారు.



గ్రామాల్లో పరిశుభ్రతపై చర్యలు చేపట్టాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా బ్లీచింగ్ చల్లి పరిశుభ్రతపై చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు. మండలంలోని మునిగల వీడు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం ఎండీ.యాకుబ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొద్దిపాటి వర్షాలు పడుతున్న తరుణంలో గ్రామాలలో విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య సదుపాయాలు కల్పించాలని, వాటి నివారణకు గ్రామాలలో శానిటేషన్ బ్లీచింగ్ చేయించి చెత్తా,చెదారం లేకుండా చూసుకోవాలని, సత్వరమే అధికారులు చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. గ్రామాలలో పిచ్చి కుక్కలు ప్రజలపై దాడులు చేస్తూ గాయాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు రుణమాఫీ సక్రమంగా వచ్చే విధంగా అధికారులు. ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి షరతులు లేకుండా కొత్తవారికి కూడా బ్యాంకు రుణాలు అందజేయాలని డిమాండ్ చేశారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ శాఖ కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, బత్ సత్యనారాయణ, మచ్చ వెంకన్న, భిక్షపతి, మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో నో బ్యాగ్ డే

నవతెలంగాణ-ములుగు

ములుగు పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో ప్రతి నెల 4వ శనివారం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులలోని సజనాత్మకను వెలికి తీసేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా డ్రాయింగ్, వ్యాసరచన, ఉప న్యాసం, క్విజ్ పోటీలు నిర్వ హించా మని పాఠశాల ప్రిన్సిపాల్ యారవ కవితారెడ్డి తెలిపారు.ఈ కార్య క్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్స్ బొల్లం రవి, కందాల రమేష్, సానికొమ్ము వెంకటప్పరెడ్డి, ఏళ్ల మధుసూదన్ పాల్గొని విద్యార్థులను అభినందించి బహుమతులను అందించారు.



8క్వింటాళ్ల బెల్లం, పట్టిక స్వాధీనం

ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని గొట్లకొండ గ్రామ శివారు దూద్య తండాలో అక్రమంగా నిల్వచేసిన నల్లబెల్లం, పట్టికను స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. గొట్లకొండ శివారు దూద్యతండాలోని మాలి బాలాజీ ఇంటిలో అక్రమంగా బెల్లం, పట్టిక ఉన్నట్లు అందిన సమాచారం మేరకు తనిఖీ చేపట్టగా ఎనిమిది క్వింటాళ్ల నల్లబెల్లం, 10కిలోల పట్టికను పట్టుకున్నట్లు ఎస్సై చెప్పారు. బెల్లం, పట్టికను స్వాధీనం చేసుకుని మాలి బిక్షపతిని విచారించగా జాటోత్ బిక్షపతి విక్రయించినట్లు చెప్పగా ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతుల కుటుంబాలకు 'చల్లా' పరామర్శ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి గ్రామంలో శనివారం అనారోగ్యంతో మృతి చెందిన కొనకటి రామక్క, వడ్డె మొగిలి పార్థీవ దేహాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వడ్డేపల్లి మనోజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు గూడ సుదర్శన్‌రెడ్డి, పోలీసు ధర్మారావు, సొసైటీ చైర్మన్ కుమారస్వామి, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, నాయకులు బుక్కమల్లయ్య, గుండేటి బాబు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ములుగు, వెంకటాపూర్ మండలాల్లో విద్యుత్‌కు అంతరాయం

ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పులసం నాగేశ్వరరావు

నవతెలంగాణ-ములుగు

ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు 132/33 కెవి ఉపకేంద్రంలో మరమ్మతులు కారణంగా విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఎంపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ పులసం నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ములుగు, పత్తిపల్లి, కాశీందేవిపేట, మల్లంపల్లి, అబ్బాపూర్, రామచంద్రాపూర్, పందికుంట, వెంకటాపూర్, లక్ష్మీదేవిపేట, నర్సాపూర్,వెళ్తుర్లపల్లి ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు. వర్షం తగ్గుముఖం పడితేనే మరమ్మతులు చేయడం జరుగుతుందని లేనిపక్షంలో విద్యుత్తుకు అంతరాయం ఉండదని నాగేశ్వరరావు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో

సంతాన పరిమితి నిబంధనను తొలగించాలి

వర్ధన్నపేట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సంతాన పరిమితి నిబంధనను ప్రభుత్వం తొలగించాలని, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని వర్ధన్నపేట మండక బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మంది పిల్లలు ఉన్న అభ్యర్థులను పోటీకి అవకాశం కల్పించారని, తెలంగాణ రాష్ట్రంలోనూ మున్సిపల్ ఎన్నికల్లో ఈ పరిమితిని తొలగించారని గుర్తు చేశారు. ప్రభుత్వం స్పందించి పంచాయతీరాజ్ ఎన్నికల్లో కూడా సంతాన పరిమితి నిబంధనను తొలగించాలని కోరారు.

ఆగస్టు 4న టీఏకేఎస్ రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆగస్టు 4న తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య టీఏకేఎస్) రాష్ట్రస్థాయి సమావేశం చార్‌బౌలిలోని పద్మశాలి భవన్‌లో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల నాగరాజు తెలిపారు. శనివారం ఖిలా వరంగల్ అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల కక్షపూరిత వైఖరి అవలంబిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గజ్జ చందు, మైదం రవన్న డైమండ్ బాబు, గద్దల మహేందర్, పులిచెరు భాస్కర్, కాంపల్లి దాసు, దాడిపెల్లి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

నమ్ముకున్న వారే మోసం చేశారు..

విలేకరుల సమావేశంలో మాజీ మండల కన్వీనర్ కంది క్రిష్టారెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

నమ్ముకున్న సొంత పార్టీ నాయకులే మోసం చేశారని మాజీ మండల కన్వీనర్ కంది క్రిష్టారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండల కన్వీనర్‌గా బీఆర్ఎస్ పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేసిన అనంతరం శనివారం మండల కేంద్రంలోని మీడియాతో ఇష్ట గోష్టిగా మాట్లాడారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు 2018లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులు నిర్మాణం టెండర్‌లో భాగంగా రైతుబంధు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి ఓం శ్రీ సాయిరాం కన్స్ట్రక్షన్ పేరుతో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని సకాలంలో పూర్తి చేశామని తెలిపారు. ఈ పనులకు రూ.8లక్షల వరకు ఎంబీ రికార్డులు అయిన నేపథ్యంలో గతేడాది డిసెంబర్‌లో చేపట్టిన పనులకు మొత్తం బిల్లులను తనకు తెలియకుండానే డ్రా చేసుకున్నారని ఆరోపించారు. విషయంపై మనస్థాపం చెంది అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దష్టికి పలుమార్లు తీసుకెళ్లిన స్పందించకపోవడంతో మనోవేదనకు గురైనట్లు తెలిపారు. పెద్ది కోసం అహర్నిశలు కష్టి చేసినా తగిన గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లుగా సుదీర్ఘంగా మండల కన్వీనర్‌గా, వైస్ ఎంపీపీగా నాకు అవకాశాలు కల్పించిన బీఆర్ఎస్ కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, కార్పొరేషన్ చైర్మన్లకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాదులోని మసాబ్ ట్యాంక్ వద్ద డిఎస్ఎస్ భవన్‌లో శనివారం ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ చైర్మన్‌లను తెలంగాణ అంబేద్కర్ సంఘం జన్ను నరసయ్య, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివద్ధి సంస్థ చైర్మన్ ఎస్ ప్రీతం, తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివద్ధి సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, షెడ్యూల్ తెగల సహకార అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ లను శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మాజీ జెడ్పిటిసి బానోత్ సింగ్‌లాల్, తెలంగాణ సంఘం రాష్ట్ర నాయకులు బూడిద రామ్మూర్తి, నిడిగొండ రామచంద్రు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి పెద్దపీట

నవతెలంగాణ-వెంకటాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయానికి 25శాతం నిధులు కేటాయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు జల్లిగంపల కళాదర్‌రావు హర్షం వ్యక్తం చేసారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీని ప్రతి ఏడాది బడ్జెట్లో నిధులు విడుదల చేసేనట్లు ప్రకటించినా ఒక్క పైసా కూడా మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతు రుణమాఫీకి పెద్దపీట వేసి రుణమాఫీ కూడా చేసేందన్నారు. ఎన్నిక హామీ మేరకు వరి పంట కు బోనస్ కూడా ప్రకటించిందని తెలిపారు.

రోడ్లపై నాట్లు వేసి మహిళల నిరసన

నవతెలంగాణ- గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో అభ్యుదయ కాలనీ మహిళలు బురదమయమైన రహదారిపై వరినాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. శనివారం కాలనీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వీధులన్నీ బురదమై ఉన్నాయని, డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం వల్ల మురుగునీరుతో దోమలు ఆశించి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు వరి పొలాల నాట్లను తలపించేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చినుకు పడిందంటే అభ్యుదయ కాలనీ చిత్తడిగా మారుతుందని, తమ కాలనీ రోడ్ల పరిస్థితిని పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తమ కాలనీకి సీసీ రోడ్లు వేయించాలని కోరారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) గ్రామ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ తమ కాలనీలో సీసీ రోడ్డు వేసేందుకు పాలకవర్గం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సీసీ రోడ్డు నిర్మించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



భారీ వర్షాల దష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి వెళ్లొద్దు

స్వచ్ఛందంగా పునరావాస కేంద్రానికి ప్రజలు తరలిరావాలి

నవతెలంగాణ-ములుగు

విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు బయటికి రావద్దని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కన్నాయిగూడెం మండలం కంతాన్‌పల్లి 2వ లోలెవల్ వంతెన, గోవిందరావు పేట మండలంలోని రాఘవపట్నం దయ్యాలవాగు వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్. పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు కల్పించాలని అధికారులను సూచించారు. గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్‌లు, ఎంపిడివోలు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఉధతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఐకేపీ సీసీలు క్షేత్రస్థాయిలో గ్రామాలను సందర్శించి జ్వరాలు, డెంగ్యూ, ఇతర కేసులను గుర్తించి తక్షణమే జాగ్రత్తలు తీసుకుని వైద్య సేవలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సిఫారసు చేయాలన్నారు.నీటిపారుదల శాఖ సిబ్బంది ఏ ఈలు వారి వారి పరిధిలోని చెరువులను తనిఖీ చేయాలి. సందర్శించిన ఫోటోలను సమర్పించాలని, ఏదైనా అత్యవసర మరమ్మతులు అవసరమైతే వెంటనే చేపట్టి పూర్తి చేయాలి. ఈ ఈ ల ద్వారా నివేదికలను సమర్పించాలన్నారు. గోదావరి వరద నీటి మట్టం పెరుగుతోందని, ఈ వరద వల్ల ప్రభావితమయ్యే గ్రామాలు, రహదారుల గురించి, సమాచారం ప్రజలకు చేరవేయాలి. ఆ ప్రాంతంలో రవాణా నియంత్రణ చర్యలు చేపట్టాలి. ముంపు ప్రాంతాల ప్రజలు ఎగువ సురక్షిత ప్రదేశానికి తరలించాలని సూచించారు. వర్షాకాలం దష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటనారాయణ, తహసీల్దార్, ఎంపీడీవో, అధికారులు పాల్గొన్నారు.



ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల్లో పని చేస్తున్న

కార్మికులకు మెరుగైన సౌకర్యాలకు చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ఇటుక బట్టిలు, నిర్మాణ స్థలములో పనిచేస్తున్న కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం ములుగు మండలం బండారుపల్లి గ్రామంలో గల ఎ.ఆర్ ఇటుక బట్టిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా సహాయ కార్మిక అధికారి వి.వినోదతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టిలో పనిచేస్తున్న ఒడిసా, చత్తీస్‌ఘడ్‌కు చెందిన 8మంది కార్మికలను వారి సమస్యలు, వేతనం వివరములు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలంలో పని చేస్తున్న కార్మికులకు పని ప్రదేశంలో మెరుగైన సౌకర్యాలు, కార్మికుల పిల్లల సంరక్షణకు వసతి ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సమర్పించాలని సహాయ కార్మిక అధికారిని ఆదేశించారు. నిర్మాణ రంగం సంబందించిన కార్మిక సంఘాల నాయకులతో వచ్చే వారం సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలి : కేవీపీఎస్

నవతెలంగాణ-ములుగు

విద్యార్థుల సమస్యలు పట్టించుకోని మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కేవీపీఎస్ మండల నాయకులు జన్ను దేవేందర్ డిమాండ్ చేశారు. మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలపై కేవీపీస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ మండల నాయకులు జన్ను దేవేందర్ మాట్లాడుతూ ములుగు జిల్లా మల్లంపల్లి సోషల్ వెల్ఫర్ పాఠశాల అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని, దీంతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. భవనంలో పూర్తిస్థాయిలో ఫ్యాన్లు బాత్రూంలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఫారెస్ట్‌లోకి వెళ్తున్నారని, ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు భిక్షపతి,రాజు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోడి అశోక్

నవతెలంగాణ-మంగపేట

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకుండా విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రధానోపాధ్యాయులపై సంబంధిత అధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోడి అశోక్ డిమాండ్ చేశారు. అశోక్ శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని రాజుపేట జెడ్పీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకుంటున్న రాజుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ఉదయం అందించే బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం భోజనం విషయంలో మెనూ పాటించడం లేదన్నారు.కలుషిత నీటితో వంటలను చేస్తున్నారని మండిపడ్డాడు. పాఠశాలలో 220మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉండగా కేవలం 120మంది మాత్రమే ప్రతి రోజు హాజరవుతున్నారని సగానికిపైగా విద్యార్థులు పాఠశాలకు హాజరు కావడం లేదని తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు పాఠశాలను పర్యవేక్షించక పోవడంతో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆవేదనవ వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు రాజుపేట జెడ్పీ పాఠశాలను సందర్శించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని అశోక్ డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ముంపు ప్రాంతాలపై దృష్టి సారించాలి

కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మంగపేట

నిర్విరామంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండలంలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో జోరుగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయనీ వాగులకు తోడు గోదావరి వరద ఉధృతి పెరుగుతుండటంతో ముంపు గ్రామాలకు ప్రమాదం పొంచి వుందన్నారు. అధికారులు ఇలాంటి సమయంలో స్థానికంగా ఉండి సేవలను అందించాలని కోరారు. ముంపు ప్రాంతాల గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలను రక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వర్షాల వల్ల కొన్ని గ్రామాలకు వెళ్లే పరిస్థితులు కూడా లేవని, అలాంటి గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

30న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నర్సంపేట

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సమస్యల పరిష్కారానికై ఈ నెల 30న చేపటనున్న చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య కోరారు. శనివారం కుమ్మరి రాజు అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో వెంకటయ్య మాట్లాడారు. గ్రామ పంచాయతీలలో యేండ్ల తరబడిగా పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. సరైన వేతనం, ఉద్యోగ భద్రత, పర్మినెంట్ చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. జీవో 51ద్వారా మల్టిపర్పస్ వర్కర్స్ విధానం తీసుకొచ్చి కట్టుబానిసలా చేసిందన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఎన్నికల ముందు ఉ ద్యోగ, కార్మికులకు కనీస వేతనం ఇస్తామని హా మీనిచ్చిందని గుర్తు చేశారు. ఏడు నెలలు గడిచినా ఇప్పటి వరకు అమలు చేసిన



పాపానపోలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేయడం వల్ల ఇటీవల పెండింగ్‌లోని రూ.150 కోట్లను విడుదల చేసిందన్నారు.జీపీలకు రావాల్సిన పెండింగ్ వేతన గ్రాంట్ విడుదల చేయలేదన్నారు. వెంటనే వేతనాలు మొత్తంగాను చెల్లించాలని జీవో 51ను సవరించాలని, మల్టిపర్పస్ విధానాన్ని పూర్తిగా రద్దుపర్చి కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శిలుగా నియమాకం చేయాలన్నారు.

అనంతరం యూనియన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుమ్మరి రాజు, ఉపాధ్యక్షులు వేల్పుల రవి, దౌడు పద్మ ప్రధాన కార్యదర్శిగా బోల్ల పరుశరాములు, సహాయ కార్యదర్శి చిలువేరు రాధ, ప్రచార కార్యదర్శి పామూరు రవి, కోశాధికారి కుమ్మరికుంట్ల సదానందం, కమిటి సభ్యులుగా మేకల రాజు, బానోతు శంకర్, చిన్నపెల్లి లత, గజ్జి రామారావు, రాంబాబు, రఘును ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సౌరబు రాజు, రాము, కుమ్మరి పెద్దరాజు, రాజేందర్, లత పాల్గొన్నారు.

చెన్నారావుపేట : గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈనెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బుదాసి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కంచదూడయ్యా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో గుండె ఐలయ్య, బొక్కల శ్యాం కుమార్, జన్ను శ్రీను, కన్నం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద స్థాయిలో ఉప్పొంగుతున్న గోదావరి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి వరద ప్రమాద స్థాయిని చేరింది.ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి తగ్గుతూ పెరుగుతూ ప్రవహిస్తుంది. శనివారం ఉదయం 9గంటలకు 16.60 మీటర్ల ఎత్తులో గోదావరి నది ప్రవహించింది. సాయంత్రం ఐదు గంటలకు 15.72 మీటర్లకు చేరి తగ్గుముఖం పట్టింది. అయితే గోదావరి ఏ క్షణంలోనైనా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందుకోసం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద పోలీసులు పహారా కాస్తూ పోలీసు ఉన్నతాది కారులకు గంట గంటకు సమాచారాన్ని చేం వేస్తున్నారు. గోదావరిలో ఎవరు దిగకుండా అప్ర మత్తం చేశారు.

లీకేజీలతో ముంపు



మండలంలోని రామన్నగూడెం పుష్కరఘాట్ నుంచి ఏటూరునాగారం వరకు ఉన్న కరకట్ట వెంట ఉన్న షట్టర్ల ద్వారా గోదావరి నీరు లీకేజీ అవుతూ గ్రామాల్లోకి వస్తుంది. రామన్నగూడెం శివాలయం, గొంటొర్రె వద్ద గోదావరి కమ్ము వచ్చింది. దీంతో పంట పొలాల్లోకి చేరడంతో బోరు మోటార్లు నీట మునిగాయి. అయితే వెంటనే ఇరిగేషన్ అధికారులు 19బ్లాక్‌లలో ఉన్న 42షెట్టర్లను తక్షణమే మూసివేశారు. దీంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయింది. అంతేకాకుండా రామన్నగూడెం, రాంనగర్ గ్రామాల మధ్యలోని జీడివాగు ఉప్పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. దీంతో రాంనగర్, కోయగూడఎల్లాపురం గ్రామాలకు రవాణా నిలిచిపోయింది. అలాగే రొయ్యూర్, శంకరాజుపల్లి, ముళ్లకట్ట, రాంపూర్ గోదావరి వరద నీరు ఒడ్డును కోయడంతో పొలాలు నీటిలో కలిసి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరుగుతున్న వాగులు

మండలంలోని కొండాయి, ఎలిశెట్టిపల్లి వద్ద జంపన్నవాగు ఉధతంగా ప్రవహిస్తోంది. దీంతో ప్రజల రాకపోకలను నిలిపివేశారు. కేవలం అత్యవసరం అయితేగానీ పడవల ద్వారా దాటి స్తున్నారు. ఏటూరునాగారం-మంగపేట మధ్యలోని జీడివాగుకు వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఉధతిగా ప్రవహిస్తోంది.

కాళోజీ హెల్త్ వర్సిటీలో గందరగోళం



అస్తవ్యస్త పాలనతో వైద్యవిద్యార్థుల పరేషన్

పరీక్ష ఫీజుకు వారం రోజులే గడువు

సాఫ్ట్‌వేర్ పనిచేయకపోవడంతో ..

డిబార్‌లతో పరేషన్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాళోజీ హెల్త్ యూనివర్సిటీలో అధికారు పాలన గందరగోళంగా మారింది. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఆగస్టు 1వ తేదీ నుండి జరుగనుండగా జూలై 17వ తేదీ నుండి పరీక్ష ఫీజు చెల్లించాలని నోటిఫికేషన్ ఇవ్వడం గందరగోళంగా మారింది. ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుండా, 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు పలు రకాల అపరాధ రుసుముతో ఫీజు చెల్లించే వెసులుబాటు ఇచ్చింది. ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజు చెల్లించడానికి యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన లింక్ ఓపెన్ కాక విద్యార్థులు పరేషాన్ అవుతున్నారు. కాలేజీ యాజమాన్యాలను సంప్రదిస్తే యూనివర్సిటీ సాఫ్ట్‌వేర్‌కు సాంకేతిక సమస్యలున్నాయని, ఎందుకైనా మంచిది పరీక్ష ఫీజును బ్యాంకుల్లో డీడీలు తీసి పెట్టుకోవాలని సూచించారు. ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు అపరాధ రుసుము లేకుడా ఫీజు చెల్లించడానికి అవకాశమిచ్చారు. 17వ తేదీ నుండి యూనివర్సిటీ సాఫ్ట్‌వేర్ ఓపెన్ కాకపోవడం గమనార్హం. 22నుంచి రూ.200ల అపరాధ రుసుముతో ఫీజు చెల్లించడానికి అవకాశమిచ్చారు. 23, 24వ తేదీలలో రోజుకు రూ.100 చొప్పున అపరాధ రుసుముతో అవకాశమివ్వగా, 25వ తేదీ నుండి 29వ తేదీ వరకు రూ.5 వేలతో పాటు అదనంగా రూ.400 అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లించడానికి అవకాశమిచ్చారు. అయితే కేవలం 26వ తేదీన మాత్రమే యూనివర్సిటీ వెబ్‌సైట్ ఓపెన్ అయ్యిందని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు 'నవతెలంగాణ'కు తెలిపారు. పలు మెడికల్ కాలేజీల అధికారులు, సిబ్బంది యూనివర్సిటీ వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో 27వ తేదీ చివరి తేదీ కాగా బ్యాంకులు బంద్ వుండడంతో డీడీలు తీయలేక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. యూనివర్సిటీ వరకు వెళ్లి అధికారులను కలవలేని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆయా మెడికల్ కాలేజీల యాజమాన్యాలను నిలదీస్తున్నారు.

వారం రోజుల ముందు ఫీజు చెల్లించడమేంటి..?

ఎంబిబిఎస్ మొదటి సంవత్సర విద్యార్థులకు పరీక్షలు ఆగస్టు 1వ తేదీ నుండి వుండగా, ఈ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజును కేవలం 15 రోజుల ముందు చెల్లించమని నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. యూనివర్సిటీకి వైస్‌ఛాన్స్‌లర్ లేకపోవడం, రిజిస్ట్రార్, అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో పాలన గందరగోళంగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలావుంటే అపరాధ రుసుము లేకుండా 27వ తేదీనాటికి పరీక్ష ఫీజు చెల్లించడానికి తుది గడువుగా ప్రకటించిన యూనివర్సిటీ అధికారులు అపరాధ రుసుము రూ.5వేలతో పాటు మరో రూ.400 కలిపి ఈనెల 29వ తేదీ తుది గడువుగా ప్రకటించారు. జూలై 28వ తేదీ ఆదివారం కావడంతో వెబ్‌సైట్ ఓపెన్‌కాని పక్షంలో బ్యాంకులో డీడీ తీసే అవకాశం కూడా వుండదు. చివరి రోజైన 29వ తేదీన విద్యార్థులు టెన్షన్‌తో పరేషాన్ అవుతున్న పరిస్థితి వుంది. ఇంత గందరగోళంగా యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడడం విమర్శలకు తావిచ్చింది.

డిబార్‌లతో గందరగోళం..

పలు మెడికల్‌కాలేజీలో యూనివర్సిటీ అధికారులు అటెండెన్స్ లేక పోవడంతో విద్యార్థును డిబార్ చేశారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. హైద్రాబాద్‌లో ఒక ప్రముఖ ప్రైవేటు మెడికల్‌కాలేజీలో 30మంది ఎంబిబిఎస్ విద్యార్థులను డిబార్ చేశారు. దీంతో తల్లిదండ్రులు ఇటీవల ఆ కాలేజీలో విద్యార్థులతో పాటు ఆందోళనకు దిగారు. దీంతో మళ్లీ డిబార్ అయిన విద్యార్థుల సంఖ్యను 20మందికి కుదించారు. థియారీలో 75శాతం అటెండెన్స్, ప్రాక్టికల్స్‌లో 80శాతం అటెండెన్స్, ప్రతి సబ్జెక్ట్‌లో 50శాతం ఇంట ర్నల్స్‌లో మార్కులు వస్తేనే మొదటి సంవత్సరం పరీక్షలు రాయడానికి అవకా శమిచ్చారు. దీంతో విద్యార్థులు చాలా మంది పరీక్షలు రాయడానికి అవకాశం లేని దుస్థితి నెలకొంది. ఆగస్టు 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలుండగా కేవలం 15రోజుల ముందు పరీక్ష ఫీజు చెలించాలని నోటిఫికేషన్ ఇవ్వడం, ఫీజు చెల్లింపుకు ఇచ్చిన లింక్ ఓపెన్ కాకపోవడం యూనివర్సిటీ అధికారుల వైఫల్యాన్ని బహిర్గతం చేసింది. వైద్యా, ఆరోగ్య విద్యా ఉన్నతాధికారులు యూనివర్సిటీ పాలనను చక్కదిద్దకపోతే విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యే అవకాశముంది.

పాలనను చక్కదిద్దాలి : ఇ. చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వైద్య విద్యార్థుల పేరెంట్స్ కమిటీ

కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అధికారులు పరీక్షలకు కేవలం 15 రోజుల ముందు పరీక్ష రుసుము చెల్లించాలని నోటిఫికేషన్ ఇవ్వడం సబబు కాదు. కనీసం నెల రోజుల ముందైనా నోటిఫికేషన్ ఇవ్వాలి. యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన లింక్ ఓపెన్ కాక విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నాం. వైద్య విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దని, ఫీజు తేదీకి, పరీక్షల నిర్వహణకు నెలనెలన్నర గడువుండేలా చర్యలు తీసుకోవాలి.



వికాస్ మాస్టర్‌జీ పాఠశాలలో బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ రెడ్డి కాలనీలోని వికాస్ మాస్టర్ జీ పాఠశాలలో తెలంగాణ బోనాల పండుగను ఘనంగా జరిపారు. శనివారం పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బోనాల కార్యక్రమంలో విద్యార్థులు బోనాలు తీసుకువచ్చినతీరు, విద్యార్థుల పోతరాజుల వేషధారణ, విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బోనాల కార్యక్రమాన్ని ఆధ్యంతం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాగివాణి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియ చేయడానికి బోనాల ఉత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,తెలంగాణ రాష్ట్ర సంస్కతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియ చేయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ముందుతరాల వారు మన సాంప్రదా యాలను కొనసాగించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రే షన్ ఆఫీసర్ నాగరాజు, ఉపాధ్యాయులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రిసెప్షన్‌డెస్క్ ఏర్పాటు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వినియోగదారులకు మరింత చేరువై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా సర్కిల్ , డివిజన్, సబ్‌డివిజన్, సెక్షన్ ఆఫీసులలో వినియోగదారుల రిసెప్షన్ డెస్క్‌ను అమలు చేస్తున్నామని హనుమకొండ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె. వెంకట రమణ తెలిపారు. వినియోగదారులు తమకు సంబంధించిన అన్ని రకాల విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు నేరుగా ఏదైనా ఒక సర్కిల్ , డివిజన్, సబ్ డివిజన్ , సెక్షన్ ఆఫీసులలో సంప్రదించి ఫిర్యాదు చేసి రసీదు పొందవచ్చు అన్నారు. ఈ ఫిర్యాదులను వాటి సమయాన్నిసారంగా పరిష్కరించడానికి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించడానికి అధికారులను నియమించి వాటిని పరిష్కరించి ఫిర్యాదు దారునికి ఎప్పటికప్పుడు ఫిర్యాదు స్థితిగతులను ట్రాక్ చేసుకొనే వీలుంటుందని తెలిపారు. అనంతరం జిల్లా స్టోర్ ను తనిఖీ చేసి టి అండ్ డి వర్కులు, కొత్త సర్వీస్ రిలీజు తదితర అవసరాలను తీర్చడానికి స్టోర్లో మెటీరియల్ లభ్యత గురించి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని వివరించారు.

రోడ్డు ఎప్పుడు బాగు చేస్తారో.....?

నవతెలంగాణ-జఫర్‌గడ్



వర్షాలు కురుస్తుండడంతో రహదారిపై అడుగడుగునా గుంతలు పడడంతో బురదమ యంగా మారడంతో కాలనీవాసులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండల కేంద్రంలోని అంగడి దగ్గర ఉన్న కాలనీవాసుల ఇండ్లకు వెళ్లే రహదారి బురద మయంగా మారి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఈ రోడ్డుగుండా నిత్యం కాలనీవాసులు నడుస్తూ ఉంటారు. రోడ్డు మాత్రం అధ్వాన్నంగా ఉండి ప్రయాణం నరకంగామారింది. రోడ్డు వేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల కాలనీ రోడ్డు దుస్థితి అధ్వానంగా మారింది. ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మారినా రోడ్డు పరిస్థితి మారలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు వెళ్లాలన్నా కూడా జారిపడి ప్రమాదాల గురి పరిస్థితి ఉందన్నారు. కాలనీ కి రోడ్డు వేయాలని గ్రామపంచాయతీ వేడుకుంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు కూడా కాలనీ రోడ్డును పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు కూడా ఈ రోడ్డుపై పట్టించుకోవడంలేదని కాలనీవాస ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆగ్రహాన్ని చూపిస్తున్నారు.

ఈ రోడ్డు స్థితిగతులు అవస్థలు గమనిస్తూ కూడా అధికారులు మరమ్మతు చేయడం లేదని ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. ఈ తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. అధికారులు, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ అధికారులు పట్టించుకోని రోడ్డు బాగు చేసి ప్రజలను సమస్యలు తీర్చాలని, రోడ్డు త్వరగా బాగు చేసి కాలనీవాసులకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్డు ఇలా అంటే నడిచేది ఎలా ? : సముద్రాల నరసయ్య



అంగడి దారి నుండి కాలనీకి వెళ్లేదారి రోడ్డు పూర్తిగా గుంతలుగా మారి నడిచే పరిస్థితి లేదు. రోడ్డుపై ప్రయాణం చేయడం, వాహనాలకు గగనంగా మారింది అన్నారు. చాలా కాలం నుండి కాలనీకి రోడ్డు వేయక, మరమ్మతులు కూడా చేపట్టకపోవడంతో గుంతల మైనంగా మారింది. దీంతో కాలనీవాసులు నడుచుకుంటూ వెళ్లాలన్నా, వాహనాలు వెళ్లాలన్న ప్రమాదకరంగా ఉందన్నారు. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని రోడ్డుపై మరమ్మతు చేయాలని వేడుకుంటున్నాను.

రోడ్డు మరమ్మతులు వెంటనే చేపట్టాలి : తిప్పర బోయిన కృష్ణ



ముసురు పడిందంటే కాలనీ రోడ్లు బురదమయంగా గుంతలతో అధ్వానంగా ఉంది. వెంటనే గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు చొరవ తీసుకొని మా కాలానికి రోడ్డు వేయాలని కోరారు. వెంటనే తాత్కాలిక మరమతులను చేపట్టాలని గ్రామపంచాయతీ వేడుకుంటున్నా.

బ్లాక్ మేయిలర్‌ల నుంచి రక్షణ కల్పించండి



నవతెలంగాణ-హసన్‌పర్తి

బ్లాక్ మేయిలర్‌ల నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాన్ని రక్షించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజ్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీజేఎంఏ) శనివారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝాను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం (టీపీజేఎంఏ) మా అందరి అభిప్రాయం మేరకు ఒక లేఖ ద్వారా తమ సమస్యలను వివరిస్తున్నామని తెలిపారు. చిన్న, మధ్య తరగతి ప్రైవేట్ జూనియర్ కళాశాలు నడుపుతూ మాకు మేము స్వయం ఉపాధి కల్పించుకుంటూ మాతోపాటు వేలాదిమందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యార్థులకు మంచి విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థులను ఒక మంచి ఉన్నత స్థానంలో ఉండే విధంగా విద్యను అందిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగులుగా ఉన్న మేము కళాశాలలో సబ్జెక్టు వారిగా విద్యార్థులకు విద్యను బోధిస్తూ కొంతమంది మిత్రులుగా కలిసి నిరుద్యోగ సమస్య నుండి బయటపడడానికి చిన్న, మధ్య తరగతి కళాశాలలు ఏర్పాటు చేసుకొని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించే విధంగా కషి చేస్తున్నామన్నారు. కానీ కొందరు కొన్ని విద్యార్థి, కుల సంఘాల నాయకులుగా చెప్పుకొని, ఆర్‌టీ యాక్ట్ కింద నోటీసులు ఇస్తూ కొంతమంది కలసి వచ్చి మా సంఘ సమావేశాలు ఉన్నాయని చందాల వసూళ్లకు తిరుగుతూ, చందాలు ఇయ్యలేని పరిస్థితులలో కాలేజీల ముందు ధర్నాలు చేస్తూ ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాల అందరిని చాలా ఒత్తిడికి గురి చేస్తున్నారని తెలిపారు. దీని వలన విద్యార్థుల మీద సరియైన ఏకాగ్రత పెట్టలేక తరగతులు సరిగా నిర్వహించలేక ఇబ్బంది పడుతూ మా ఇబ్బందిని మీ దష్టికి తీసుకు వస్తున్నామని తెలిపారు. టీపీజేఎంఏ అభ్యర్థన మేరకు ఇప్పటికైనా సంబందిత జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీసు కమిషనర్ ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఈ విద్యార్థి సంఘ నాయకుల, కుల సంఘ నాయకుల వేదింపుల నుంచి తమ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలను కాపాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్, సీపీని కలిసిన వారిలో టీపీజేఎంఏ గౌరవ అధ్యక్షుడు కె.గోపాల్‌రెడ్డి, అధ్యక్షుడు వి.సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి జే.రాజు, అడ్వైజరీ కమిటీ సభ్యులు ఎ.వరదారెడ్డి, డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, డాక్టర్. రామ్మూర్తి, అసోసియేషన్ అధ్యక్షుడు సురెందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు రాజు, నరేంద్రమనికుమార్, రాఘువరెడ్డి, కోశాధికారి సురెందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి కర్ణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరి శివకుమార్, ఈసీ మెంబర్లు శ్రవన్‌రావు, సోమేశ్వర్ తదితరులున్నారు.

జనగామ ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-దేవరుప్పుల



విద్యారంగానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో అన్యాయం జరిగిందని రోడ్డు పై బైఠాయించి ధర్నాచేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దడిగే సందీప్, ధర్మ భిక్షంలపై జనగామ ఎస్ఐ శ్వేతా కక్ష్య పూరితంగానే కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు సుమా గౌడ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య బద్దంగా విద్యార్థులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులు కేసులు నమోదు చేసి విధ్యార్థి సంఘ నాయకులను భయ బ్రంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ నిరసన వల్ల ఎవరికి ఇబ్బంది కలగకుండా,స్థానిక ఎస్‌ఎచ్‌ఓకు ముందస్తు సమాచారం రెండు సార్లు అందించామని,అయిన అధికార పార్టీ రాజకీయ నాయకుల ఒత్తిడి వలన కేసు నమోదు చేశారని మండిపడ్డారు. విద్యార్థి హక్కుల కోసం పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రజా పాలనలో కేసులు నమోదు అవుతున్నాయని ప్రభుత్వం పై ధ్వజం ఎత్తారు. వెంటనే కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల రాబోయే రోజుల్లో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కార్యాచరణ ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో దీక్ష మరియు జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ చేపడుతామని తెలిపారు.

మోసపూరిత వ్యక్తులపై చర్య తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

గత నాలుగేళ్ల నుండి ఇంటికి దారి లేకుండా అక్రమంగా గోడ కట్టి, 10 లక్షల విలువ కలిగిన వస్తువులను ఎత్తుకెళ్లి, పొలాల మధ్య సరిహద్దులను ధ్వంసం చేస్తూ భూతగాదాలు సృష్టిస్తున్న వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే, కొందరి ప్రోత్సాహంతో పురుగుల మందు డబ్బాతో బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ వారిపై చర్య తీసుకోవాలని బాధిత రైతులు కొమ్ముల బాబు, సుగుణలు వేడుకుంటున్నారు. మండల కేంద్రంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ మా తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమితో పాటు, మేము ఖరీదు చేసి కోనుక్కున్న భూములు సాగు చేసుకుంటుంటే వాటిని అన్యాయంగా లాక్కోవాలన్న ఉద్దేశంతో మా సోదరుడు ఆనందం, అతని కూతుర్లు, అల్లులతోపాటు పథకం ప్రకారం ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. భూమి ఆక్రమణ విషయంలో మాకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



వర్షాభావ పరిస్థితుల ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ అన్నారు. మండంలోని ముచ్చర్ల గ్రామంలో సబ్ ఇన్‌స్పెక్టర్ దేవెందర్‌తో కలిసి ఆయన గ్రామస్తులను కలిసి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ గ్రామస్తులనుద్దేశించి మాట్లాడుతూ గత 15 రోజులుగా నిరంతరం కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, చెరువులు, కాలువల వద్ద జాగ్రత్తలు వహించాలని తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ కనెక్షన్ల దగ్గర, ఇనుప విద్యుత్ స్తంభాల వద్ద, విద్యుత్ వాడే విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మట్టి గోడలు, పురాతన ఇండ్లలో నివసించేవారు వర్ష ప్రభావం వల్ల ఇండ్లు కూలే పరిస్థితులు ఎక్కువగా ఉంటాయని ఆఇంటి వారు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వర్షం సమయంలో వాహనదారులు రహదారులపై ఎక్కువగా అదుపుతప్పి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశాలున్నాయని వాహనదారులు వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వ్యతిరేకి అనిబీజేపీ ఓబీసీ జిల్లా అధికార ప్రతినిధిపెద్దమ్మ నాగరాజు ఎద్దేవా చేశారు. శనివారం హసన్‌పర్తిలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దొందు దొందేనని అన్నారు. రాష్ట్రంలో 52 శాతం ఉన్న 112 బీసీ కులాల ప్రజలను అభివద్ధి చేయడం అంటే ఈ పార్టీలకు మింగుడుపడడం లేదన్నారు. రాష్ట్ర ఖజానాలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బీసీలకు బడ్జెట్ కేటాయింపులో అన్యాయం జరిగిందన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీ డిక్లరేషన్ అమలు చేస్తామని, బీసీలకు సంక్షేమానికి పాల్పడుతామని మోసపూరిత వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందన్నారు.



బదిలీ ఉద్యోగులకు ఘన సన్మానం

నవతెలంగాణ-గూడూరు

మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహించిన అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు శనివారం ఘన సన్మానం చేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో వారు బదిలీ కాగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీరస్వామి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల పంచాయతీ అధికారి చంద్రమోహన్, సూపరింటెండెట్ కరణ్ సింగ్, జూనియర్ అసిస్టెంట్ ఇమామ్ , టైపిస్ట్ నాగరాజు , పంచాయతీ కార్యదర్శులు భూపతి పేట అలీ, వెంగంపేట విజేత , జంగు తండా మంజుల , కొల్లాపురం మల్లేష్ లకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ మెంబర్ ఖాసిం, మాజీ వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మాజీ ఎంపీటీసీలు కత్తి స్వామి, బోడ కిషన్, నూకల రాధిక సురేందర్, గూడూరు మాజీ సర్పంచ్ రమేష్, ఎంపీఓ సత్యనారాయణ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు

జర్నలిస్ట్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

జర్నలిస్టు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గత కొన్ని నెలల క్రితం మరణించిన జర్నలిస్ట్ బోగోజు సురేష్ కుటుంబాన్ని పరామర్శించి సురేష్ భార్య రమాదేవికి ధైర్యం చెప్పి కుటుంబ అవసరాలకు రూ.6వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సురేష్ పిల్లలకు విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో చదువుకు సంబంధించిన అవసరాలకు ఉపయోగపడతాయని ఆలోచనతో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పంపించిన ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. పిల్లల చదువు విషయంలో ఫీజు రాయితీ ప్రభుత్వ పథకాలను పొందేందుకు కావాల్సిన పత్రాలను సిద్ధం చేసుకుని ఉంటే ఆర్థిక సాయం అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి బిజ్జాల వెంకటరమణ, సంతోష్, సాంబశివ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో.. వ్యక్తి ఆత్మహత్య..

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు పట్టణానికి చెందిన పేర్ల వెంకన్న (32) శనివారం పట్టణ శివారు కంఠాయపాలెం రోడ్డులోని బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై జగదీష్ తెలిపారు. మృతుడు దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడని, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ, ఉద్యోగం పర్మినెంట్ కాలేదని బాధతో ఉండేవాడని, శనివారం ఉదయం 11 గంటలకు ఇంటి నుండి బయలుదేరి కంఠాయపాలెం రోడ్డులో గల బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడని, మృతిని భార్య పేర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

ఏజెన్సీలో వైద్య క్యాంపులు నిర్వహించాలి

పీవైఎల్ జిల్లా అధ్యక్షులు వీరభద్రం

నవతెలంగాణ-బయ్యారం: మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో వైద్య క్యాంపులు నిర్వహించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వారం పది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల ప్రజలు తీవ్ర అనారోగ్య పాలవుతున్నారన్నారు. ఆస్పత్రులలో రోగులు కిక్కిరిసిపోతున్నారని, మండలంలో వైరల్ ఫీవర్, డెంగ్యూ, తీవ్రమైన జ్వరాలతో ఏజెన్సీ, మైదాన ప్రాంతాలలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోవాలంటే పేద ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వైద్య సిబ్బంది వెంటనే స్పందించి ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య క్యాంపులు నిర్వహించాలని, ఇంటింటికి సర్వే చేసి జ్వరాల బారిన పడిన వారికి వైద్య సేవలు అందించాలని, ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు.

ఫిజియోథెరపీపై అవగాహన

నోడల్ హెచ్ఎం బుధారపు శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర:

ఫిజియోథెరపీపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని మండల నోడల్ హెచ్ఎం బుధవారం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు శేషవల్లిలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో నిజాం ఇన్స్టిట్యూట్ వారిచే ఫిజియోథెరపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫిజియోథెరపిస్ట్ సంతోష్ ఫిజియోథెరపీ ప్రాముఖ్యతను వివరించారు. ఈసందర్భంగా హెచ్ఎంలు మాట్లాడుతూ ఆధునిక ఫిజియోథెరపీ లోని పలు టెక్నిక్ ల ద్వారా ఆక్సిజన్ లెవెల్ పెంచుకోవచ్చున్నారు. కండరాలు, కీళ్ల నొప్పుల నుంచి త్వరగా కోలుకునేందుకు చిన్నపాటి వ్యాయామాలు ఎంతో తోడ్పడుతాయని వివరించారు. ఈకార్యక్రమంలో ఫిజియోథెరపీ సహాయకులు సంతోష్, సీఆర్పీలు నిరంజన్, సంతోష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మునగల వీడులో పిచ్చికుక్క స్వైర విహారం

ఇద్దరు వ్యక్తులు, 8 గేదేలను కరిచిన కుక్క

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని మునిగిలవీడు గ్రామంలో ఒక పిచ్చికుక్క గ్రామంలోకి వచ్చి ఇద్దరిని కరిచి 8 గేదెలను కరిచినట్లు ఆగ్రామ నాయకుడు నల్లని పాపారావు తెలిపాడు శనివారం కరిచిన వ్యక్తులను, కుక్క కరిచిన గేదెలకు దగ్గర ఉండి వ్యాక్సిన్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఒక పిచ్చికుక్క వచ్చి కిరాణం సరుకులు తెచ్చుకుంటున్న వెంకటరమణనయ్యాను, ఇంటి వద్ద కూర్చున్న కాంతంను కుక్క స్వైరా విహారం చేస్తూ వారిని కరిచి వేరే కొంత మంది కరవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన యువకులు కొంతమంది దాన్ని తరిమే ప్రయత్నం చేశారన్నారు. కాని అది ఉరుకుతూ గ్రామానికి చెందిన 8 మంది గేదెలను, దూడలను కరిచి ఇబ్బందికి గురి చేసిందన్నారు విషయం తెలుసుకున్న గ్రామ నాయకుడు పాపారావు అక్కడ చేరుకొని కుక్క కరిచిన వారిని కాపాడేందుకు108 వాహనానికి ఫోన్ చేసి ప్రభుత్వ ఆస్పత్రికి పంపించి వ్యాక్సిన్ ఇప్పించే కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. గ్రామంలో కుక్కలను నివారించేందుకు ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా కోరారు.

ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శిగా వడ్లకొండ ఉపేంద్ర ఎన్నిక

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామానికి చెందిన ఆశా కార్యకర్త తెలంగాణ ఆశ వర్కర్ల యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శిగా వడ్లకొండ ఉపేంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమెను ఎన్నుకున్నారు. ఈసమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు వంగూరు రాములు, కాసు మాధవి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మరిపెడ మండలం నుండి ఆశా కార్యకర్తల హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతున్న వడ్లకొండ ఉపేంద్ర జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండలంలోని ఆశా కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

గృహహింస చట్టాలపై అవగాహన

తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత

నవతెలంగాణ-నెల్లికుదురు



మహిళలకు గృహహింస చట్టాలపై అవగాహన కల్పించినట్లు తొర్రూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్టా సరిత తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి అనంతరం ఐకెపి వెలుగు కార్యాలయంలో మహిళలకు గృహహింస చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గురువులు చెప్పే పాఠాన్ని ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి సబ్జెక్టును అర్థం చేసుకొని ప్రతి పరీక్షలో ప్రతిభ కనబరిచి పాఠాలు బోధించిన గురువుకు కన్న తల్లిదండ్రులకు కన్న ఊరికి పేరు ప్రఖ్యాతలు తెచ్చే విధంగా ఉన్నంత స్థాయికి ఎదగాలన్నారు. విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలన్నారు. ర్యాగింగ్ కు పాల్పడితే చట్టారీత్యా చర్యలు ఉంటాయన్నారు. ఈవ్ టీజింగ్కు దూరంగా ఉండాలన్నారు అనంతరం ఐకెపి వెలుగు కార్యాలయంలో మహిళలకు గృహహింస చట్టాలపై అవగాహన కల్పించారు. గృహహింస జరిగినా ప్రోత్సహించిన వారికి శిక్షలు ఉంటాయన్నారు. మహిళలను వేధించినా వెంబడించి ఇబ్బందులకు గురిచేసినా వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లయితే వారు మీ వెంట ఉండి మీకు న్యాయం అందించే విధంగా సహకరిస్తారన్నారు. ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ మీకు ఎలాంటి ఇబ్బందులు ఎవరైనా కలిగించినట్లయితే లేదా ఇబ్బందులకు గురి చేసినట్లయితే లేదా భార్యను భర్త ఇబ్బందులకు గురి చేసినట్లయితే మాకు సమాచారం ఇస్తే వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మీకు న్యాయం జరిగే విధంగా మా పోలీసు శాఖ సహకరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్సై చిర్రా రమేష్ బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కవి రాజు, ఏబీఎన్ వరదయ్య మయూరి, మండల సమైక్య అధ్యక్షురాలు పెరమాండ్ల కవిత, కార్యదర్శి తాళ్ల సునీత, కోశాధికారి చందవాని, అకౌంటెడ్ పుష్పలత, పోలీస్ కానిస్టేబుల్ లింగాల రాంబాబు, యాకస్వామి, కిరణ్, సత్యనారాయణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉపాధ్యాయ బృందం ఐకెపి సీసీలు, సిఏలు ,సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు త్వరగా ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి: పీడీఎస్‌యూ



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా లో మండల తహసీల్దార్‌కు రెవెన్యూ సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ ఆలస్యం చేయకుండా త్వరగా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు మానుకోట తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించే మహిళా అధికారి ధ్రువీకరణ పత్రాల విషయంలో ఇష్టానుసారంగా దరఖాస్తు చేసుకున్న ధ్రువీకరణ పత్రాలు రిజెక్ట్ చేస్తుందన్నారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులు ఉన్నత చదువుల కోసం కళాశాలలో, వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు వచ్చిన విద్యార్థులకు కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు అవసర పడతాయని, కళాశాలలో, పాఠశాలలో చేరుతున్న విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ఆలస్యమయితే సీట్లు పొందుటకు అవకాశం లేకుండా పోతుందన్నారు. సర్టిఫికెట్లు పొందటం ఆలస్యం అవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మానసిక భయాందోళనకు గురవుతారని, తక్షణమే దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి వెంటనే వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని, లేనియెడల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులందరిని ఏకం చేసి భారీ ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిద్దు, హేమంత్, అఖిల్, ప్రణయ్, రామ్, తదితరులు పాల్గొన్నారు.

నామాలపాడు ఏకలవ్య పాఠశాల సందర్శన..

సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి రవీందర్

నవతెలంగాణ-బయ్యారం:



మండల పరిధిలోని నామాలపాడు ఏకలవ్య పాఠశాలను శనివారం సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్ సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థిని, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని, విద్యార్థులు విద్యా బోధన మంచిగానే జరుగుతుందని, హాస్టల్‌లో కూడా ఎటువంటి ఇబ్బంది లేదని, మంచి భోజనం అందిస్తున్నారని విద్యార్థిని విద్యార్థులు చెప్పడం జరిగిందని తెలిపారు. నూతనంగా వచ్చిన అధ్యాపక సిబ్బంది మంచి విద్యను అందిస్తున్నారని పిల్లల ద్వారా తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏకలవ్య ప్రిన్సిపాల్ కే.రవి బాబును మర్యాద పూర్వకంగా కలిసి సేవాలల్ సేన మండల కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగిందని తెలిపారు. మంచి విద్యను అందిస్తున్న ప్రిన్సిపల్ కు వారి కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పిల్లలు మంచిగా చదువుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన మండల నాయకులు అజ్మీర వీరన్న నాయక్, శంకర్ నాయక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి



తకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో.. ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి నిధులు కేటాయించకుండా అన్యాయం చేయడంతో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, నర్క్యూటి గజానంద్, కాంగ్రెస్ నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్ర చారి, అనుమాండ్ల నరేందర్ రెడ్డి, నకరికంటి కొమరయ్య, తూనం శ్రావణ్‌కుమార్, నల్లపు రాజు, వర ప్రసాద్, పింగిలి ఉష, వెంకటసాయిలు, వెంకన్న యాదవ్, దొంగరి శంకర్, ముద్దసాని సురేష్, బూర్గుల ప్రశాంతి, వెన్నెం సోమిరెడ్డి, బిజ్జాల అనిల్, లక్ష్మణరావు, సురేందర్, మోకాటి వెంకన్న, మధు, శీలం హరిత, వెలుగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బానోతు రెడ్డికి డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-తొర్రూరు




మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న బానోతు రెడ్డి పీహెచ్‌డీ(డాక్టరేట్) అవార్డు అందుకున్నారు. క్యాన్సర్ కణాల నిర్మూలనకై పరిశోధించినందుకుగాను సింథసిస్ ఆఫ్ టెట్రాజోన్ ఫ్యూజ్డ్ ఇమీడా జో పిరడిన్స్ అనే అంశంపై పరిశోధన ప్రొఫెసర్ అండ్ రెక్టార్ ఎంవీ భసవేశ్వర రావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందారు. ఈ సందర్భంగా శనివారం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ బోలగాని రాములు తోపాటు అధ్యాపక , అధ్యాపకేతర బృందం ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు.

మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం

నవతెలంగాణ-ఇనుగుర్తి

అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య, చిన్నాల కట్టయ్య, గండు నాగన్న, గుండ్రపల్లి దేవేందర్, గుజ్జునూరి లక్ష్మయ్య, ఒద్దిరాజు వసంతరావు, బానోతు సూర్య, మంగ్య నాయక్, పొన్నం కవిత, సలీం, ప్రవీణ్, యాకన్న మనోజ్,అమర్ తదితరులు పాల్గొన్నారు.





గుడుంబా స్థావరాలపై.. పోలీసుల దాడులు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండలంలోని కల్వల శివారు గాంధీపురం, వెంకట్రామ్ తండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 లీటర్ల సారా , 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి నేక్కోండ రైల్వేస్టేషన్ లో 70లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నారు . ఈ సందర్భంగా ఎస్సై మురళి ధర్ రాజ్ మాట్లాడుతూ బాదావత్ బాలు పెద్ద కోర్పోలు శివారు రేకులతండాకు చెందిన వ్యక్తి ని అరెస్టు చేసి. ముగ్గురు వ్యక్తుల పై కేసు నమోదు చెసినట్లు ఎస్సై తెలిపారు .గ్రామస్తులకు గుడుంబా వల్ల జరిగే నష్టాలు, అనర్థాలు వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, బాల్యవివాహాలు, లైంగిక దాడులు చేసినట్లయితే కఠిన శిక్షలు ఉంటాయని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ కృష్ణ మూర్తి, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ రాజు,వేంకన్న ,హైమ, అరుణ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం స్టేషన్ కిష్టాపురంకు చెందిన వక్షాల పూర్ణానంద(లేట్) భార్య వక్షాల లీలా కుమారి హైదరాబాద్ లోనీ ఈఎస్ఐ హాస్పటల్లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్యగౌడ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి లీలా కుమారి ఆత్మకు శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. టైలర్ షాపుయజమాని పాష తండ్రి నబీబ్ సాబ్ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులైన మృతుడి భార్య అఫ్జల్‌బీ, కుమారులు పాష, రఫీ, అక్బర్, సైదులు మనవలు సాజిద్ భాషా లను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఎండీరఫీ, మాజీ వార్డు సభ్యులు వనపర్తి లలితలు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి

ఆయిల్ ఫామ్ నర్సరీ పరిశీలన...

నవతెలంగాణ-రేగొండ



మండల కేంద్రంలోని ఆయిల్ ఫామ్ నర్సరీని శనివారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు పరిశీలించారు. నర్సరీలోని మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలో 3500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగవుతుందని, ఈ సంవత్సరం మరో రెండు వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. దానికి సరిపోను మొక్కలను సువేన్ ఆయిల్ ఫామ్ నర్సరీ రేగొండ లో రైతులకు అందుబాటులో రెండు లక్షల 50 వేల మొక్కలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ సీజన్‌లో నాణ్యమైన మొక్కలను రైతులకు రాయితీపై ఇవ్వాలని సూచించడం జరిగిందని, ఆదేశించిన లక్ష్యాలను సాధించే దిశగా ఆయిల్ ఫామ్ కంపెనీ ఉద్యోగులను, ఉద్యాన అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.. మండలంలోని అన్ని రైతు వేదికల్లో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు వచ్చాయని తెలిపారు. ఒక ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలపై 1101 రూపాయలు, నిర్వహణ కొరకు 16 వేల ఎనిమిది వందల నాలుగు సంవత్సరాలకు రాయితీ ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా సేద్యం డ్రిప్పుపై 22518 రూపాయల రాయితీ మొత్తంగా ఎకరానికి వచ్చేసి 50,918 రూపాయలు ప్రభుత్వం నుండి రాయితీ రూపంలో రైతుకు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సువేన్ ఆయిల్ ఫామ్ నర్సరీ అధికారులు, జిల్లా ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్తడి పోస్తున్న బుద్ధారం వంగపెల్లి వాని చెరువు

నవతెలంగాణ-గణపురం:

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బుద్ధారం లోని వంగపల్లి వాని చెరువు. శనివారం ఉదయం నుండి మత్తడి పోస్తుంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు గతంలో ఈ చెరువు అడుగంటి పోగా ఈ వర్షానికి పూర్తిగా నిండి మత్తడి పడుతుంది. ఈ క్రమంలో ఈ నీరు మొత్తం గణప సముద్రంలో చెరువులోకి పోతున్నాయి. వంగపెల్లి వాని చెరువు ఆయకట్టు రైతులు ముమ్మరంగా నాట్లు చేస్తున్నారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

ఓపెన్ స్కూల్ పదవ తరగతి బడి మానేసిన వారు ఇంటర్మీడియట్ పదో తరగతి పాసై కూడా డైరెక్ట్ గా కాలేజీకి వెళ్ళలేని వారు అడ్మిషన్లను తేది 26-07-2024 నుండి 08-08-2024 వరకు జరుగుతున్నాయని సహ కోఆర్డినేటర్ జెడ్పి హెచ్ఎస్ ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాఠశాలకు వచ్చి లేదా ఫోన్ ద్వారా 7569975383.. 8247318662 లో సంప్రదించాలని సూచించారు.

ఉధృతంగా ప్రవహిసుత్న చంద్రుపల్లివాగు

ఇబ్బందులకు గురవుతున్న గ్రామస్తులు

చంద్రుపల్లి అన్నారం మార్గమధ్యలో బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని చంద్రుపల్లి అన్నారం మార్గ మధ్యలో గల చంద్రుపల్లి వాగు ఉధృతం గా ప్రవహిస్తున్నందున అన్నారం వయా కాళేశ్వరం వెళ్లే బాటసారు లు ఎవరూ వెళ్లకూడదని అక్కడ గ్రామస్తులు కోరారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఈ వాగు వలన మాకు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఎన్నిసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు రావడం తప్ప ఎలాంటి పరిష్కారం మార్గం శుభం లేదనిచ ఈ మధ్యకాలంలో అదనపు కలెక్టర్ కూడా వచ్చి వెళ్లారు తప్ప ఎలాంటి పరిష్కారం చెప్పలేదని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌కు నిబంధనలు వర్తించవా..?

యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



కేటీఆర్‌కు నిబంధనలు వర్తించవా, సామాన్య భక్తులకు ఒక న్యాయం, కేటీఆర్‌కు మరో న్యాయమా యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. మహదేవపూర్ మండలం శ్రీకాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయంలో శుక్రవారం దేవస్థానం గర్భలయం లో ఎవరైనా లుంగీ పంచాతో వెళ్లే సంప్రదాయం దేవస్థానంలో ఉందని, ఎవరైనా లుంగీ పంచ పైనే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకోవాలి కాని శుక్రవారం కేటీఆర్, వారి ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలుబి ఆర్ ఎస్ నాయకులు మాత్రం పాయింట్‌లు, షేర్ట్‌పై పై వెళ్లి దర్శనం చేసుకోవడం జరిగిందన్నారు. కనీసం దేవస్థానం అధికారులు వారికీ తెలియకపోతే తెలియజేయాలి కాని వాళ్ళు కూడా అలానే దర్శనం చేయించారన్నారు. అంటే సామాన్య ప్రజలకు ఒకలా రాజకీయ నాయకులకు మరోలా దర్శనం చేయించడం ఎంత వరకు కరెక్ట్ అని యూత్ కాంగ్రెస్ కాళేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షులు నిట్టూరి నగేష్ అన్నారు. ఆలా చేసిన అక్కడున్న దేవస్థానం సిబ్బంది, అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనారోగ్యంతో కారోబార్ మృతి

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న మడికొండ చంద్రమౌళి (48) శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే చంద్రమౌళి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి మృతుడు చంద్రమౌళికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న చంద్రమౌళి మృతి పట్ల బస్వరాజు పల్లి, నగరంపల్లి తాజా మాజీ సర్పంచ్‌లు చెరుకు కుమారస్వామి, ఆలూరి కుమారస్వామిలు సంతాపం తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు హరిచంద్రారెడ్డి, ఉమ్మల్ల విజేందర్, రాజు, షఫీ లు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబానికి రూ.పదివేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో దబ్బేట గట్టయ్య, చెప్యాల వేణు, జీడి శివుడు, శివశంకర్, రంజిత్, శ్రీనివాస్, రత్నాకర్ తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి రెడ్యానాయక్ పరామర్శ

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తుది శ్వాస విడిచిన ఎల్లంపేట మాజీ సర్పంచ్ నలబోతు మల్లయ్య కుమారుడు నలబోతు వెంకన్న కుటుంబాన్ని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని భౌతికాయనికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయనవెంట ఎల్లంపేట మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్ , గండి పుల్లయ్య, గండి పరమేష్ , కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.